


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 5 డిసెంబర్ 2025

పేజీలు 13




# వానొస్తే ద్వీపం.. వరదొస్తే వణుకు..

## జలదిగ్బంధంలో పిట్టివానిపల్లి

- 600 ఎకరాలలో నీట మునిగిన పంట పొలాలు
- నాడు డాలర్ పంటకు పేరొందిన గ్రామం
- నేడు వానొచ్చిన ప్రతిసారి భయం గుప్పిట్లో గడుపుతోంది

5లో..

**చిట్టమూరు, మేజర్‌న్యూస్**

నాడు డాలర్ పంటకు పేరొందిన గ్రామం. నేడు వానొచ్చిన ప్రతిసారి భయం గుప్పిట్లో గడుపుతోంది.తుఫాన్ వస్తే చుట్టూ నీరు చేరి ద్వీపంలా తయారవుతుంది.వరదలొస్తే ఏ నిమిషానికి ఏమి జరుగునోనని గ్రామస్థుల వెన్నులో వణుకు పుట్టిస్తోంది.మిగతా కాలాల సంగతి పక్కనబెడితే తుఫానులను తలచుకుంటేనే పిట్టివానిపల్లి గ్రామస్థులు వణికిపోతున్నారు.తుఫాను వస్తుందన్న మాట వినగానే గుండెల్లో దడ మొదలవుతుంది.ఏ దిక్కు నుండి వరదొచ్చి మృత్యు కుహరమై మనుషులను మింగుతుందో,ఎక్కడ ఏ చెట్టు ఉన్నట్టుండి కూలిపోయి ఎవరి ప్రాణాలు తీస్తుందో.. ఎటువైపు నుంచి ఏ విషపురుగు వచ్చి కాటేస్తుందో..ఏ రోడ్డు నదిలా మారిపోతుందో ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాడంత జాబితా అవుతుంది.దేనితో దేనిని పోల్చాలో కూడా కష్టమైన పరిస్థితులు ప్రస్తుతం నేలకున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో వైభవంగా చొక్కాని ఉత్సవం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవం సందర్భంగా శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలను అలంకార మండపంలో పలు రకాలు పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి, విశేష పూజలు నిర్వహించి, దీప దూప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం ఆలయ ప్రాంగణమంతా దీపాలను వెలిగించారు, తదుపరి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తి స్వామి వార్లను ఆలయ ప్రాకారోత్సవంగా తీసుకొని వచ్చి అంజంజి గణపతి వద్ద శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత

మిగతా 2లో..






5లో

## రాష్ట్ర అభివృద్ధియే ప్రధాన లక్ష్యం

- వైసీపీ పాలనలో దిగజారిన వ్యవస్థలను తిరిగి నిలబెడుతున్నాం
- క్షేత్రస్థాయిలో ప్రజల గొంతుకగా మారుదాం
- చిత్తూరులో కూటమి పార్టీల నాయకులతో
- ప్రత్యేకంగా సమావేశమైన ఉప ముఖ్యమంత్రి
- జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్

## నిబంధలకు విరుద్ధంగా నియామకాలా..!

- అధికారుల అనుమతి లేకుండా గెస్ట్ ఫ్యాకల్టీల నియామకం
- ఎస్వీయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం భాగోతం



4లో

- అధికారులు సమయానికి విధులకురావాల్సి ఉన్నప్పటికీ ఇష్టానుసారంగా హాజరవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**నాయుడు పేట, మేజర్‌న్యూస్**

అధికారులు సమయానికి విధులకు రావాల్సి ఉన్నప్ప టికీ ఇష్టానుసారంగా హాజరవుతున్నారని ఆరోపణలు విని పిస్తున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న అధికారులకు సమయానికి రావలసింది పోయి మాదే ఆఫీస్ మా ఇష్టం వచ్చిన సమయానికి మేము వెళ్తాం మమ్మల్ని ఎవరేం చేయలేరు అన్న చందంగా అధికారుల తీరు మారింది.

## సమయ పాలన లేని ప్రభుత్వ అధికారులు

5లో..



ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో వైభవంగా చొక్కాని ఉత్సవం

మొదటిపేజీ తరువాయి




శ్రీకాళహస్తి స్వామి వార్లను కొలువు తీర్చారు. దేవస్థానం ప్రాంగణంలో ఉన్న సాక్షి గణపతి సన్నిధానం వద్ద కలశ ప్రతిష్ఠ చేసి, విశేష పూజలు నిర్వహించి, ధూప దీప నైవేద్యాలను సమర్పించిన అనంతరం చొక్కాని ఉత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షుడు కొట్టే సాయి ప్రసాద్, సభ్యులు కోలా విశాలాక్షి ఆనంద్ దంపతులు, కె నాగరాజు, కె కుసుమ కుమారి, డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి దంపతులు, పర్యవేక్షకులు నాగభూషణం, ప్రధాన అర్చకులు కరుణాకరన్ గురుకుల్, అభిషేక గురుకుల్, నిరంజన్ గురుకుల్, సురేష్ గురుకుల్, పురోహితుడు అర్ధగిరి ప్రసాద్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## తుఫాన్ సెంటర్ గిరిజనులుకు అన్నదానం

**- శ్రీకాళహస్తి జడ్పీటీసి వెంకట సుబ్బారెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వారం రోజులుగా తుఫాను ప్రభావంతో ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి దేవస్థానం గిరిప్రదక్షిణ రోడ్డు సమీపంలో ఉన్న తుఫాన్ సెంటర్ కాలనీ వాసులకు జడ్పీటిసి సుబ్బారెడ్డి కాంట్రాక్టర్ చిట్టెం శ్రీకాంత్, యువ శేఖర్ ఆధ్వర్యంలో తుఫాన్ సెంటర్ కాలనీ వాసులకు సుమారు అన్నదాన కార్యక్రమం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం రోజులు కురుస్తున్న వర్షాలకు మమ్మల్ని గుర్తుపెట్టుకుని మాకు అన్నదానం చేయడం, వారి పూర్వజన్మ సుకృతమని, వారి కుటుంబ సభ్యులు స్వామి అమ్మ వారి ఆశీస్సులతో చల్లగా ఉండాలని వారి దీవించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సుబ్బారెడ్డి, కాంట్రాక్టర్ చిట్టెం శ్రీకాంత్, యువ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో ఇందిరమ్మ కాలనీకి రోడ్డు



**నగరి, మేజర్ న్యూస్:** నగరి మున్సిపాలిటీ టి. ఆర్. కండ్రిగ – ఇందిరమ్మ లే ఔట్‌కు వెళ్లే రోడ్డు నిర్మాణంకు రూ.14.40 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్,ఏండ్ల తరబడి సరైన రోడ్డు వసతి లేక ఇబ్బందులు పడుతున్న ఇందిరమ్మ కాలనీ వాసుల కష్టాలు తీర్చడానికి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ సిద్ధపడ్డారు. ఇందిరమ్మ కాలనీ కు వెళ్లే రోడ్డు నిర్మాణంకు మొదటి విడతగా రు. 14.40 లక్షలు మంజూరు చేయించారు. కొద్ది రోజుల్లోనే నిర్మాణం పనులు పూర్తి కానున్నాయి.

# పరిసరాల పరిశుభ్రత ఆరోగ్య సోపానం




**గుడిపాల, మేజర్ న్యూస్:** గుడిపాల మండల కేంద్రం సివిఎన్ఆర్ కళాశాలలో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గుడిపాల మండల కేంద్రంలోని సివిఎన్ఆర్ కళాశాలలో పరిశ్రమల నుండి పట్టణాల వరకు ప్రతి స్థాయిలో పరిశుభ్రతను కాపాడుకోవడం యొక్క అవసరంపై గురువారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వ్యవస్థాపకులు లోకేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా లోకేష్ రెడ్డి మాట్లాడుతూ "పరిశ్రమలు అభివృద్ధికి బలమైన పునాది అయినా, అవి సమాజంపై చేసే ప్రభావం కూడా అంతే కీలకం. ప్రతి ఫ్యాక్టరీ, ప్రతీ వ్యాపారం తన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలి. పరిశ్రమలు మాత్రమే కాదు, మనం నివసించే ప్రాంతాలు, కళాశాలలు, గ్రామాలు అన్నీ పరిశుభ్రతతో ఉండాలి. చెత్తను నిర్లక్ష్యంగా పారేస్తే అది తిరిగి మన ఆరోగ్యానికే హాని చేస్తుంది. పరిశుభ్రమైన వాతావరణం మంచి భవిష్యత్‌కు సూచిక" అన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను పర్యావరణ రక్షకులుగా మారాలని, ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలని, చెట్ల ను నాటాలని పిలుపునిచ్చారు. పరిశ్రమలు, విద్యాసంస్థలు, గ్రామాల్లో సమన్వయం ఉంటేనే శుభ్రమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని పరిశుభ్రత ప్రమాణాలను ఎలా పాటించాలన్న దానిపై చర్చించారు. చివరగా విద్యార్థులు కళాశాల పరిసరాల్లో స్వచ్ఛత కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ ప్రోగ్రాం అధికారి అర్జున్ కళాశాల ప్రిన్సిపల్ రామచంద్ర విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో గురుదక్షిణమూర్తి అభిషేకం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో గురువారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గల శ్రీ గురు దక్షిణా మూర్తి స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకం, హారతులు, ధూప దీప నైవేద్యంలను ఆలయ ప్రధాన అర్చకులు కరుణా గురుకుల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, పుర ప్రజలు పాల్గొన్నారు.

## జీసస్ వరల్డ్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు




**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** విశాఖపట్నం,మురళి నగర్ లోని జీసస్ వర్ల్డ్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ముందస్తు క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం కమిషనర్ ఆఫ్ పోలీస్ శంక బ్రాత భగ్చి (ఐపీఎస్) ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తాను చిన్నప్పుడు నుండి మిషనరీ స్కూల్లో చదువుకున్నారని,అలాగే తన సతీమణి కూడా మిషనరీ స్కూల్లో చదువుకోవడం వలన క్రీస్తు గురించి కొంతవరకు తెలుసుకోవడం జరిగిందన్నారు.ఏసుక్రీస్తు మనందరికీ శాంతి సమాధానం ప్రేమ కలిగి ఉండాలని బోధించడమే కాకుండా చేసి చూపించారన్నారు. అనంతరం డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ రూపొందించిన 2026 క్యాలెండర్ ని ఆవిష్కరించారు.బిషప్స్ దయాసిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి రెవరెండ్ ఎం ఏ.అనిల్ పాల్ బైబిల్ పఠనం చేశారు. ఈ కార్యక్రమంలో బిషప్ సుదర్శన్ రావు,రెవరెండ్ తేజ,రెవరెండ్ ఆశీర్వాదం,రెవరెండ్ రమణ,సోనీ ఐజాక్ తదితరులు పాల్గొన్నారు.

## జీవనోపాధి వనరులు కేంద్రం ప్రారంభించిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నా యుడు, ఉప ముఖ్య మంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యా లయం శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ప్రారం భించారు. సందర్భంగా అధికారులు ఎమ్మెల్యే కి డి డి ఓ సుస్మిత, అధికారులు స్వాగతం పలికారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో అధికారులతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శనివారం లక్కమనేని సావిత్రమ్మ కర్మ క్రియలు

**- తెలుగుదేశం నేత లక్కమనేని మధుబాబు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మా తల్లి లక్కమనేని సావిత్రమ్మ కర్మ క్రియలు శనివారం శ్రీకాళహస్తి పట్టణం మహేష్ కళ్యాణ్ సదన్ లో నిర్వహించబడును అని తెలుగుదేశం నేత లక్కమనేని మధుబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, హాజరు కాగలరు కావాలని కోరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, సన్నిహితులు హాజరుకావాలని ఒక ప్రకటనలో కోరారు.

# నిర్లక్ష్యంగా వ్యవహరించిన క్షేత్ర సహాయకులకు మెమో

**- ఎంపిడిఓ ఏపీ ఆర్ కుమార్**



**శాంతిపురం, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం శాంతిపురం మండలం నందు ప్రతి బుధవారం ఉపాధి హామీ సిబ్బందితో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారు జరుగు సమీక్షా నిర్వహిస్తారు. సదరు సమీక్షకు క్షేత్ర సహాయకులు ఎలాంటి ముందస్తు అనుమతి పొందకుండా గైర్హాజరు కావడం, వేతనదారులకు పని దినాల కల్పనలో వెనుకబడి ఉండడం జరుగుతున్నది. ఈ విషయం పై మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారు 03.12.2025 వ తేది మెమో జారీచేయడం కూడా జరిగింది. కానీ చెంగుబళ్ళ, చిన్నారిదొడ్డి, దండి కుప్పం, గుంజార్లపల్లి, కర్లగట్ట, మఠం, యం.కె.పురం, రేగడదిన్నేపల్లి మరియు తుమ్మిశి గ్రామ పంచాయితలకు సంబంధించిన క్షేత్ర సహాయకులకు యంపిడిఓ ఇచ్చిన ఆదేశములను పాటించక నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు, ఉన్నతాధికారుల నుండి ఎలాంటి ముందస్తు అనుమతి పొందకుండా గైర్హాజరైనారు. కావున పైన తెలిపిన క్షేత్ర సహాయకులకు డిసెంబరు, 2025 మాసం జీతము నిలిపివేయడం జరిగింది.

# జాతీయ పోటీలకు శ్రీరామ విద్యార్థులు ఎంపిక



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** కరకంబాడి రోడ్డులోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు జాతీయ పోటీలకు ఎంపికయ్యారని ఆ కళాశాల చైర్మన్ మన్నెం.రామిరెడ్డి తెలిపారు. అనంతపురం జేఎన్టీయూ, వాకాడులోని ఎన్.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల, నెల్లూరులోని గీతాంజలి ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల నిర్వహించిన వాలీబాల్ చెస్ పోటీలలో శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాల మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన శ్రీరామ కళాశాలకు చెందిన పి మౌనిక వాలీబాల్ క్రీడా విభాగంలో సౌత్ జోన్ కు, కె.సుధీర్ బాబు చెస్ భాగంలో జాతీయ స్థాయిలో ఎంపికయ్యారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను గురువారం కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి అభినందించి కళాశాలలో విద్యతోపాటు క్రీడల్లో కూడా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. జాతీయస్థాయి క్రీడల్లో రాణించి రాష్ట్రానికి జిల్లాకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మన్నెం.రామసుబ్బారెడ్డి, మన్నెం.అరవింద్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె.జయచంద్ర, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎన్. వాసు, ఫిజికల్ డైరెక్టర్స్ వినోద్, సౌజన్య పాల్గొన్నారు.

## పట్టణ,రోడ్లన్నీ జలమయం.. నిండు కుండలా మారిన కాళంగి



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** దిత్వా తుఫాన్ ప్రభావంతో భారీగా కురుస్తున్న వర్షాలకు సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ఉన్న రోడ్డు జల మయం . ఆర్. అండ్.బి. రోడ్లు చిద్ర మైనాయి దీంతో వాహనా దారులు పలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. కురిసిన వర్షాలకు కాళంగి నది నిండు కుండ లా ప్రవహిస్తుండంతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. దిత్వా తుఫాన్ ప్రభావంతో ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరుగ కుండ డివిజన్ స్థాయిలో ఉన్న అన్ని శాఖల అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. కొన్ని చోట్ల చెరువుల కు గండ్లు పడ్డాయి. మరి కొన్ని చోట్ల కాలువలును దాట లేని పరిస్థితులలో ప్రజలు ఉన్నారు.

## ఘనంగా శ్రీ గురు దత్తాత్రేయ జయంతి వేడుకలు

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** పట్టణప్రాంతంలోని షార్ రోడ్ లో ఉన్న శ్రీ సాయి సన్నిధి సత్సంగ మందిరంలో గురువారం శ్రీ గురు దత్తాత్రేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భముగా శ్రీ సాయిబాబా కు స్వర్ణ శోభిత కిరీట ధారణ అలంకారాలు చేసి హారతులు ఇచ్చారు, 108 స్వర్ణ పుష్పాలతో అష్టోత్తర శతనామ పూజలు చేశారు, ధుని పూజలు చేసి అనంతరం 108 లీటర్ల పాల తో శ్రీ గురు దత్తాత్రేయ స్వామి వారికి అభిషేకాలు చేశారు,ఉభయదాతలు పర్వతరెడ్డి ప్రభాకర్ రెడ్డి,పర్వతరెడ్డి మురళి రెడ్డి దంపతుల సహకారం తో జరిగిన పూజల్లో ఉభయదాతలు పాల్గొన్నారు,శ్రీ సాయి సన్నిధి సత్సంగ మందిరం కమిటీ సభ్యుల అద్వర్యం లో అన్నప్రసాదాలు కూడా పంచిపెట్టారు.

## గవర్నమెంట్ ఐటీఐ సంస్థకు రూ.9.5 లక్షల విరాళం




**వాకాడు, మేజర్‌న్యూస్:** తిరుపతికి చెందిన ఇండో–మిమ్ లిమిటెడ్ సంస్థ సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా మరోసారి తమ సేవా దృక్పథాన్ని చాటుకుంది. వాకాడు లో ప్రభుత్వ ఐటిఐ సంస్థ నైపుణ్యాభివృద్ధి, కేంద్రం మౌలిక వసతుల అభివృద్ధి కోసం గురువారం కంపెనీ 9 లక్షల 50 వేల రూపాయలను విరాళంగా అందించింది.ఇందులో భాగంగా ఇండో–మిమ్ లిమిటెడ్ తిరుపతి హెచ్ ఆర్ మేనేజర్ దాసరి కిరణ్ కుమార్ కళాశాలను సందర్శించి సంబంధిత చెక్కును కళాశాల యాజమాన్యానికి అందజేశారు. విద్యార్థుల శిక్షణా సదుపాయాల అభివృద్ధికి ఈ నిధులు వినియోగించనున్నట్లు అధికారులు తెలియజేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్,సిబ్బంది,విద్యార్థులు సంస్థకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు,అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పేట. కృష్ణా లాడ్జిలో జరిగిన హత్య కేసు ఛేదించిన పోలీసులు



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణం. రైల్వే గేట్ సమీపంలో ఉన్న క్రిష్ణా లాడ్జీ లో నంబర్ 30 తేది న జరిగిన మహిళా హత్య కేసు ను చేదించిన సూళ్లూరుపేట పోలీసులు..తమిళ నాడు రాష్టం, పొన్నెరి కి చెందిన మహిళ ను ఆమె ప్రయుడు సుబ్రమణి, ఇద్దరు కృష్ణా లాడ్జీ లో కి రావడం జరిగింది. అనంతరం వారి ఇరు వరి మధ్య ఘర్షణ పడటం, తరు వాత నిందుతుడు సుబ్రమణి , ఆమెను హత్యచేసి పరారి కావడం జరిగిందని. అయితే వాళ్ళు ఇచ్చిన ఆదారాలను భట్టి సూళ్లూరుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ యం. మురళీ క్రిష్ణా. సబ్ ఇన్స్పెక్టర్ బ్రహ్మ నాయుడు సారధ్యంలో నిందుతుడిని పట్టుకోవడం జరిగిందని నాయుడుపేట డి.ఎస్.పి. చెంచు బాబు తెలియ జేశారు. అనంతరం సూళ్లూరుపేట పోలీసులను అభి నందించారు.

## పారిశుద్ధ్యం పనులు పరిశీలన



**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ఎర్ర మట్టి పల్లెలో పడకేసిన పారిశుద్ధ్యం సూర్య పత్రికలో శీర్షికపై స్పందించిన అధికారులు రెండవ రోజు గురువారం కూడా గ్రామంలో పర్యటిస్తూ రోడ్డుపై ప్రవహిస్తున్న మురికి నీరును తొలగించి పరిశుభ్రత కార్యక్రమం పనులు చేపట్టారు. డిప్యూటీ ఎంపీడీవో ఢిల్లీ బాబు ఆధ్వర్యంలో' గ్రామంలోని మురికి కాలువల వద్ద మందులను పిచికారి చేసి పారిశుద్ధ పనుల పై ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసర ప్రాంతాల్లో నీటి మురికి కుంటలు ఏర్పాటు చేసుకోకుండా, పేడ దిబ్బలు ,చెత్తా చెదారాలను నివాసాల పరిసర ప్రాంతాలు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు జ్వరాల బారిన పడిన వారికి చికిత్సలు అందజేశారు. అలాగే నివాసాల పరిసర ప్రాంతాల్లో నిల్వన నీరును తాగకూడదని ప్రతి ఒక్కరు కాచి చల్లార్చిన నీటిని తాగాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల వైద్యాధికారి హర్షవర్ధన్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గురుమూర్తి, సచివాలయ సెక్రటరీ వెంకటేశులు, సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు మెగా పిటియం 3.0



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని అన్ని ప్రాధమిక, ప్రాధమికోన్నత,ఉన్నత పాఠశాలలో నేడు మెగా పెరెంట్ టీచర్స్ మీటింగ్ (మెగా పిటటిఎం3.0) కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు పెద్దపంజాణి తాసిల్దార్ హనుమంతు, ఎంపీడీవో బాలాజీ తెలిపారు.రేపటి పౌరుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ మహత్తర కార్యక్రమంలో, అందరూ భాగస్వామ్యం కావాలని అన్ని పాఠశాల,కళాశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఎస్.ఎం.సి. సభ్యులు, పూర్వ విద్యార్థులు, దాతలు , శ్రేయోభిలాషులు , ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు పాల్గొనాలని వారు కోరారు.

# నేటి నుంచి వ్యవసాయ కళాశాల విద్యార్థులకు క్రీడా పోటీలు

**-రాష్టవ్యాప్తంగా అనుబంధ కళాశాలలు నుండి 642 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు**
**-తిరుపతి వ్యవసాయ కళాశాలలో క్రీడాకారులకు వసతులు ఏర్పాటు**
**-మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన**
**-విద్యార్థి సంబంధాల అధికారి డాక్టర్ జి. రామచంద్ర రావు**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** నేటి నుంచి ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ అంతర్ కళాశాలల క్రీడా సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నట్లు వర్సిటీ విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ జి రామచంద్ర రావు తెలిపారు. ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాయిలో రెండవ దశ క్రీడా సాంస్కృతిక పోటీలు నిర్వహించనున్న నేపథ్యంలో గురువారం అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.రెడ్డిశేఖర్, కళాశాల విద్యార్థి వ్యవహారాల ఇంచార్జ్ డాక్టర్ కే.హరిప్రసాద్ తో కలిసి డీన్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. విద్యను అభ్యసించే విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా క్రీడల్లో పాల్గొని నైపుణ్యంతో ఒత్తిడిని దూరం చేసుకుని శారీరక మానసిక ధ్రువత్వానికి దోహదపడేందుకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించే క్రీడా,సాంస్కృతిక పోటీలు నేటి నుంచి నాలుగు రోజులపాటు జరుగుతాయన్నారు. ఈ క్రీడల్లో పాల్గొనేందుకు వర్సిటీ పరిధిలోని అనుబంధ కళాశాలలు నుండి మొత్తం 642 మంది విద్యార్థిని విద్యార్థులు వివిధ క్రీడా పోటీలు, సాంస్కృతిక అంశాలలో పాల్గొంటారని తెలియజేశారు. తిరుపతి వ్యవసాయ కళాశాలలో అన్ని వసతులు సమకూర్చామని వెల్లడించారు. వీటి ద్వారా విద్యార్థిని, విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తాయని, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు పులివర్తి నాని వీసీ డాక్టర్ శారత జయలక్ష్మీ దేవి. వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ చెరుకూరి శ్రీనివాస రావు, డాక్టర్ సుమతి హాజరయ్యి క్రీడలను ప్రారంభిస్తారని తెలియజేశారు.



## స్వర్ణముఖి నదికి గండ్లు, దెబ్బ తిన్న రోడ్లను ఆర్డీఓ పరిశీలన

**వాకాడు, మేజర్‌న్యూస్ :** ద్విత్వ తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు రహదారులుకు గండ్లు పడ్డాయి. గురువారం మండలం లోని పలు గ్రామాలలోని ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరాయి. గూడూరు ఇంచార్జ్ ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి తోపాటు తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఇరిగేషన్ అధికారులు, ఎంపీడీవో సాయిప్రసాద్ లు గండ్లు పడిన రహదారులను పరిశీలించారు. వాకాడులోని గొల్లపాలెం గ్రామంలో పొలాల్లో ఉన్న తూములు మట్టిలో ఇరికిపోవడంతో తహసిల్దార్ సూచనలతో వీఆర్వో కాటమ్మ జెసిపితో పూడికను తీశారు. అదేవిధంగా మండలంలోని బుర్ల వారి పాలెం, వాకాడు బీసీ కాలనీ పలు ఏరియాలో జెసిపితో పూడిక తీయడంతో కాలువల గుండా వర్షపు నీరు వెళ్లడంతో తగ్గుముఖం పట్టింది.

## తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో నల్లపరెడ్డి పర్యటన



**కోట, మేజర్‌న్యూస్:** కోట పంచాయతీ పరిధిలో వరద పరిస్థితులను పరిశీలించేందుకు గురువారం కోట మాజీ ఎంపీపీ, తెలుగుదేశంపార్టీ నాయకులు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు. కోట పంచాయతీ పరిధిలోని దళితవాడ, శ్యామసుందరపురం నార్త్ గిరిజన కాలనీ ప్రాంతాల్లోని ప్రజలతో మమేకమై సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలతో మాట్లాడారు. ఇళ్లల్లోకి నీరు చేరాయని ఇళ్ళు కూలిపోయాయని నష్టపోయామని పలువురు బాధితులు వినోద్‌రెడ్డికి మొర పెట్టుకున్నారు. బాధితుల వివరాలు, నష్టం గూర్చిన సమాచారం నమోదు చేయాలని వీఆర్ ఓ రమణమ్మ^ు వినోద్ రెడ్డి సూచించారు. బాధితుల సమక్షంలో గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తో ఫోన్ లో మాట్లాడారు. కార్యక్రమంలో వినోద్ రెడ్డి వెంట కోట గ్రామ పంచాయతీ సర్పంచ్ ఇండ్ల వెంకటరమణమ్మ, ఉపసర్పంచ్ గాది విజయభాస్కర్, మాజీ సర్పంచ్ బొర్రా పద్మమ్మ, కోట పంచాయతీ వార్డు సభ్యులు సుహాసిని, కిష్టమ్మ, విజయమ్మ, షేక్ ఆరీఫ్, రాయపు పోలయ్య, హనుమంత్ రెడ్డి, షేక్ ఇస్మాయిల్, వీఆర్ఏ అనిత స్థానికులు పాల్గొన్నారు.

## కళ్యాణికి డాక్టరేట్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పరిశోధన విద్యార్థిని కళ్యాణి కశెట్టికి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య అనురాధ తెలిపారు. ఈమె ప్రొఫెసర్ బి. శైలజ, ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ మార్గదర్శకత్వంతో "డెవలప్మెంట్ ఆఫ్ క్వాలిటేటివ్ అండ్ క్వాంటిటేటివ్ అనలైటికల్ మెథడ్స్ ఫర్ సమ్ ఫైటోకెమికల్ మార్కర్స్" అనే అంశంపై పరిశోధనా గ్రంథం సమర్పించారు.

## మహిళపై అఘాయిత్యం

**– నిందితుడి అరెస్టు.. ఎస్సీ ఎస్టీ కేసు నమోదు**



**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండలంలోని అనుపు ఎస్టీ కాలనీకి చెందిన ఓ మహిళపై ఏడాది కాలంగా లైంగిక వేధింపులకు పాల్పడుతున్న వెల్లూరు జిల్లాకు చెందిన అలెక్స్ అనే వ్యక్తిపై పోలీసులు రేప్ కేసు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామ్మోహన్ గురువారం తెలిపారు. ఎస్సై యువరాల మేరకు అనపు ఎస్టి కాలనీ చెందిన బాధితురాలి ఫిర్యాదు మేరకు ఏడాది క్రితం మహిళ తండ్రికి మద్యం షాపు వద్ద అలెక్స్ పరిచయం కాగా, ఆ పరిచయంతో అనుపు కాలనీలోని వారి ఇంటికి రావడం ప్రారంభించాడు. ఆ సమయంలో కుటుంబ సభ్యుల్ని బెదిరిస్తూ మహిళను బలవంతంగా శారీరకంగా వేధించడం జరిగింది. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పిన నిందితుడు వారిపైనా దాడి చేశాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. కుటుంబమంతా భయంతో, అలెక్స్ ఇంటికి వచ్చినప్పుడు సమీపంలోని అడవి ప్రాంతానికి పారిపోతుండేవారని, ఆ సమయంలో మహిళపై బలవంతంగా దాడి చేసేవాడని తెలిపారు. ఎవరి అడ్డుపడ్డా పెప్పర్ స్ప్రేతో దాడి చేసేవాడని కూడా ఫిర్యాదులో వెల్లడైంది. ఇదిలా ఉండగా, ఈ నెల 1వ తేదీన అలెక్స్ ఇంటికి వచ్చి మహిళపై మళ్లీ దాడి చేసి తీవ్రంగా కొట్టాడని బాధితురాలు తెలిపింది. దీని తర్వాత పోలీసులను సంప్రదించగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అలెక్స్ గురించి విచారించగా ఇతను వెల్లూరు జిల్లాలో పేరు మోసిన రౌడీ షీటర్ అని, ఇతనిపై తమిళనాడులో సుమారుగా 50 కేసులు ఉన్నాయని విచారణ లో తెలిసిందన్నారు. నిందితుడిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నామని, బాధితురాలికి పూర్తి న్యాయం చేకూర్చేందుకు చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ప్రపంచ రికార్డుకు నాన్ స్టాప్ స్కేటింగ్

**అంత విద్యార్థి మురారి హర్షవర్ధన్ అభినందించిన శాప్ ఛైర్మన్**



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రపంచ రికార్డుకు 11 ఏళ్ల మురారీ హర్షవర్ధన్ అంత విద్యార్థి ప్రపంచంలోనే తొలిసారిగా నాన్ స్టాప్ 200 కిలోమీటర్ల బ్లైండ్ మల్టీ టాస్క్ రోడ్డు స్కేటింగ్ మార్తాన్ చేయనున్నాడు. హర్షవర్ధన్ ఈ కార్యక్రమన్ని కర్ణాటక–ఆంధ్ర రాష్ట్ర సరిహద్దుల వద్ద నంగిలి చెక్పోస్ట్ నుంచి ప్రారంభించి పలమనేరు, చిత్తూరు, తిరుపతి, శ్రీకాళహస్తి మీదుగా పుత్తూరుకు చేరుకోనున్నారు. ప్రపంచ రికార్డు సాధించేందుకు హర్షవర్ధన్ కు ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తామని శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు భరోసా ఇచ్చారు. ఈ మేరకు గురువారం అంద విద్యార్థి హర్షవర్ధన్ శాప్ ఛైర్మన్ రవి నాయుడు ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థల ద్వారా రికార్డు పూర్తి చేసేందుకు సహకారం అందించాలని ఆదేశించారు. ఈ ముగింపు కార్యక్రమం డిసెంబర్ 9 శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగా హర్షవర్ధన్ కు రికార్డు పత్రాన్ని బహుకరిస్తామని తెలియజేశారు.

# అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం:ఎమ్మెల్యే పాశం

### వరద ప్రభావిత ప్రాంతాల్లో సునీల్ సుడిగాలి పర్యటన

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** దిత్వా తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కున్న ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామని ఎవరూ అధైర్య పడవద్దని గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్ భరోసా కల్పించారు. తుఫాను ప్రభావంతో వరద, ముంపుప్రాంతాల్లో గురువారం సుడిగాలి పర్యటన చేపట్టారు. మండలంలోని ఎల్లసిరి, అరవపాలెం, కోగిలి, చిట్టమూరు తదితర గ్రామాలలో నీట మునిగిన పంట పొలాలు, దెబ్బ తిన్న రోడ్లు, నిండుకుండలను తలపిస్తున్న చెరువులు, పొంగి ప్రవహి



స్తున్న వాగులు, వంకలు, చెరువు కలుజులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అందరికీ భరోసా ఇచ్చారు. స్వర్ణముఖి, రొయ్యలవాగు, పులి కాలువ వరద ఉధృతిని స్వయంగా పర్యవేక్షించి, సూచనలు చేశారు. మండలంలో అత్యధిక వర్షపాతం నమోదు కావడంతో వరదలకు తీవ్ర నష్టం జరిగిందని స్థానిక నాయకులు, అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వర్షాలతో ముంపుకు గురై దెబ్బతిన్న పంట పొలాల రైతులకు అన్ని సహాయ, సహకారాలు అందిస్తానని తెలిపిన ఎమ్మెల్యే బాధితులు అందరికీ కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. తుఫాను ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజానీకానికి స్థానిక నాయకులు అండగా నిలవాలని సూచించారు. జోరు వానలోనూ ప్రతి విషయాన్ని స్థానికుల నుండి ప్రతి అంశంపై చర్చించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఆయనతో పాటు తెదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు, చిట్టమూరు పిఏసిఎస్ అధ్యక్షులు కస్తూరయ్య యాదవ్, స్థానిక నాయకులు మారంరెడ్డి జనార్దన్ రెడ్డి,నల్లారెడ్డి రాజేష్ రెడ్డి, బసివిరెడ్డి కృష్ణారెడ్డి, వెదనపర్తి రాజ గోపాల్ రెడ్డి, షేక్ రషీద్, తహశిల్దార్ ఎం.నరేష్, ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు, ఎస్ఐ చిన్న బల రామయ్య, మండల స్థాయి అన్ని శాఖల అధికారులు ఉన్నారు.

# తడ మండలంలో వరి పంట వర్షార్పణం

### అన్నదాతలకు"దిత్వా" తుఫాన్ మిగిల్చిన కన్నీళ్లు

### వందలాది ఎకరాల వరి పంట నీట మునక.. ప్రభుత్వమే ఆదుకోవాలంటున్న రైతులు

**తడ, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన దిత్వా తుఫాన్ కారణంగా గత ఏడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నదులు వాగులు, చెరువులు పొంగి పంట పొలాల వైపు నీరు ప్రవహించడంతో రైతు వేసిన వరిపైరు మొత్తం నీట మునిగాయి. దీంతో రైతు కంట కన్నీరు మిగిలాయి. తడ మండలంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండల పరిధిలో వందలఎకరాలు వరిపైరు నీటి పాలైంది. మండల పరిధిలోని కాదలూరు, వాటంబేడు, పామలమిట్ట, వెండ్లురుపాడు, మాంబట్టు పంచాయతీలలో రైతులు వెద్దిని వరిపైర్లు వేయడంతో అవి భారీ వర్షాల కారణంగా నీట మునిగి పొలాలన్ని చెరువులను తలపిస్తున్నాయి. దీంతో రైతులు ఈఏడాది కూడా నష్టాలేనంటూ కంట నీరు పెడుతున్నారు. వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను అధికారులే ఆదుకోవాలంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# నిబంధలకు విరుద్ధంగా నియామకాలా...!

### అధికారుల అనుమతి లేకుండా గెస్ట్ ఫ్యాకల్టీల నియామకం

### ఎస్వీయూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం భాగోతం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సివిల్ విభాగంలో అధికారులు నిబంధలకు విరుద్ధంగా నియామకాలు చేపట్టిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బీటెక్ సెల్ఫ్ సపోర్టింగ్ కోర్స్ ఎనిమిదో సెమిస్టర్లో ముగ్గురు విద్యార్థులు మాత్రమే విద్యను అభ్యసిస్తున్నారు. ప్రస్తుతం వారికి ప్రాజెక్టు వర్క్ సంబంధించి రీసెర్చ్ గైడ్లను ఆ విభాగం హెచ్ఓడి అలాట్మెంట్ చేయడం జరిగింది. కానీ ప్రస్తుతం కళాశాలల్లో సివిల్ సెల్ఫ్ సపోర్టింగ్ కోర్సులో ఒకటో సెమిస్టర్ నుంచి ఏడో సెమిస్టర్ వరకు విద్యార్థులు ఎవరు అడ్మిషన్లు కాలేదు. ఆ విభాగంలో ప్రస్తుతం ఒక అకడమిక్ కన్సల్టెంట్ మాత్రమే పనిచేస్తున్నాడు. కళాశాలలో పరిస్థితి ఇలా ఉంటే సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు అక్టోబర్ 10వతేదీన వర్సిటీ అధికారుల అనుమతులు లేకుండా ఇద్దరు గెస్ట్‌ఫ్యాకల్టీని నియమించుకునేందుకు క్రుటపూరితంగా నోటిఫికేషన్ ఇచ్చారు. తక్షణం నిబంధనలకు విరుద్ధంగా పర్కలోడ్ లేకపోయినా నియామకాల చేపట్టే ప్రక్రియను తక్షణం నిలిపివేయాలని అధ్యాపకులు, విద్యార్థిసంఘాలు డిమాండ్ చేస్తున్నారు.



ఇలాంటి చర్యలకు ఉపక్రమించి సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# దిత్వా తుపాన్‌తో ప్రజారవాణా దెబ్బతిన్నది : ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం కారకొల్లు గ్రామానికి కాలువ ఉధృతంగా ప్రవహించడంతొ వారం రోజులుగా రాకపోకలు నిలిపివేయడంతొ అక్కడకి వెళ్లి సంబంధిత మంత్రితో మాట్లాడి వీడియో కాల్ ద్వారా సమస్యను మంత్రికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు. అదేవిదంగా పెద్ద కన్నలి ఎస్సెంటి సెంటర్‌లో తిరిగి తుపాన్ ప్రభావంతో నష్టపోయిన వారికి పరిహారం చెల్లించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కన్నలి ప్రతాప్ రెడ్డి నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే ద్వారా ఎస్టి కాలనీ వాసులకు అందించారు.

# రేపు ఎస్వీయూలో జాబ్ మేళా

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో శనివారం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కార్యాలయ అధికారి శ్రీనివాసలు ఒకప్రకటనలో తెలిపారు. పది, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమో, బీటెక్, పలు ఫార్మసీ కోర్సులల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దేశంలోనే పేరొందిన ఎంఎన్‌సి కంపెనీల ప్రతినిధులు సుమారు 550 ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నార న్నారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్థులు శనివారం ఉదయం 10గంటలకు వర్సిటీలోని ఎంప్లాయిమెంట్ కార్యాలయానికి తమ ఒరిజినల్ ధృవపత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

# కల్యాణి డ్యామ్‌లో పెరిగిన నీటిమట్టం

### పర్యాటకులను అనుమతించని అధికారులు



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలోని కళ్యాణి నదిపై నిర్మించిన కళ్యాణి డ్యాంలోనీటిమట్టం పెరిగింది. పర్యాటకులను కళ్యాణిడ్యాం వద్దకు అధికారులు అనుమతించడం లేదు. చంద్రగిరి మండలం ఎ.రంగంపేటసమీపంలోని కళ్యాణిడ్యాం జలకళ సంతరించుకొంది. గతవారం రోజులుగా భారీ వర్షాలకు నీటిమట్టం పెరిగింది. రెండు రోజుల ముందు 856 అడుగులు ఉండగా గురువారం సాయంత్రానికి 885అడుగులకు చేరింది. రాగిమానుకోన, అనుమకోన, అబ్బాలమేరు, చీకుమానుకోన, గుండాలపెంట వాగుల నుంచి వరద నీరు ఎక్కువగా వస్తోంది. కళ్యాణి అటవీ ప్రాంతం నుంచి సైతం వర్షపునీరు భారీగారావడంతో డ్యాంలోకి నీరు చేరుతుంది. ఇలాగే మరో రెండు రోజులు వర్షాలు కురిస్తే మరో 20అడుగుల పైననీరు చేరే అవకాశం ఉందని తిరపతి ఇరిగేషన్ అధికారులు తెలుపుతున్నారు. అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులు సూచించడంతో కళ్యాణి డ్యాం వద్ద అనునిత్యం ఇరిగేషన్ అధికారులు నీటిమట్టాన్ని పరిశీలిస్తున్నారు.

# ముంపు ప్రాంతాలలో కలెక్టర్ పర్యటన

**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వెంకటగిరిలో కలెక్టర్ వెంకటేశ్వర్, వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పర్యటించారు. దిత్యా తుఫాన్ ప్రభావంతో వెంకటగిరిలో అన్ని కాలవలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కంపాలెం వద్ద ఉన్న గొడ్డు ఏరు రోడ్డుమీద నుండి వరద నీరు ప్రవహిస్తుంది.ఎవరు రోడ్డు దాటకుండా పోలీసులు పహార కాస్తున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చూడాలని అధికారులని ఆదేశించారు. ముంపు ప్రాంతాలలో ఉండే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. విద్యుత్తు సమస్యలు రాకుండా చూసుకోవాలని విద్యుత్తు అధికారులకి తెలిపారు. అధికార యంత్రాంగం అప్రమతంగా ఉండాలన్నారు. ఎమ్మెల్యే కురుగొండ్ల కొన్ని సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు అవన్నీ కూడా త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. కాంపాలెం వద్ద బ్రిడ్జి నిర్మించాలని ఎమ్మెల్యే తెలిపారు. ప్రతి సంవత్సరం వాగు వలన రాకపోకలు నిలిచిపోతున్నా



యని ఇళ్లలోకి నీరు చేరుతుందని బ్రిడ్జి నిర్మిస్తే ఈ సమస్య ఉండదన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహసీల్దార్, మునిసిపల్ కమీషనర్, అన్ని శాఖలకి సంబందించిన అధికారులు పాల్గొన్నారు.

# సీఎం సహకారంతో చిత్తూరు పార్లమెంటు సర్వతో ముఖాభివృద్ధి కోసం పాటుపడుతున్నా

### చిత్తూరు చారిత్రాత్మక నేపథ్యాన్ని వెలుగెత్తి చాటుతున్నా

### అమలయ్యే పథకాల సమాచారాన్ని అందించడంలో కేంద్రం మంత్రుల స్పందన అభినందనీయం

### ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి, చిత్తూరు ప్రగతి విషయంలో కేంద్రం తోడ్పాటు హర్షణీయం: ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారంతో చిత్తూరు పార్లమెంటు సర్వతోముఖాభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నానని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలియజేశారు. ఎన్డీఏ సర్కార్ అందించే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విషయంలో తాను ముందున్నట్లు చెప్పారాయన. చిత్తూరు చారిత్రాత్మక నేపథ్యాన్ని వెలుగెత్తి చాటి, సంస్కరణలను రాబట్టేందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. శీతాకాల పార్లమెంటు సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఏపీకి కేటాయించే పథకాల అమలుకు సంబంధించిన వివరాలను రాబడుతున్నారు. అడిగిన సమాచారాన్ని తక్షణం అందించడంలో కేంద్రం మంత్రులు జవాబుదారీగా వ్యవహరించడం అభినందనీయమన్నారు. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ



ప్రసాదరావు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి విషయంలో ఎన్డీఏ సర్కార్ అందిస్తున్న తోడ్పాటు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు సంబంధించిన వివరాలను లిఖిత పూర్వకంగా తమకు అందించడం హర్షించదగ్గ విషయమని ఆయన కొనియాడారు. 2024-2029 సంవత్సరాలకు "ఇనోవేషన్ అండ్ స్టార్టప్‌పాలసీ(4.0)"ని ఎన్డీఏసర్కార్ సహకారంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిందని, ఈ పాలసీ లక్ష్యం 20,000 కొత్త స్టార్టప్‌లను 1,00,000 ఉద్యోగాలను సృష్టించడమన్నారు. ట్రాక్ పునరుద్ధరణ, సిగ్నలింగ్ అప్‌గ్రేడ్‌లు, టెలికాం మెరుగుదలలతో సహా భద్రత అంశాలకు సంబంధించి రూ.1,16,514కోట్ల బడ్జెట్ కేంద్ర ప్రభుత్వం కేటాయించినట్లు తానడిగిన లిఖితపూర్వక ప్రశ్నలకు సమాధానాలిచ్చినట్లు తెలిపారాయన. డిజిటల్‌ఇండియా పథకం,భారత్ నెట్ ప్రాజెక్ట్, ప్రధానమంత్రి వీగ్రామ్‌యోజన పథకాలకింద పాఠశాలల్లో బ్రాడ్ బ్యాండ్ కనెక్టివిటీ విస్తరణకుప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

## సమయపాలన పాటించని ప్రభుత్వ అధికారులు

### దర్శనమిస్తున్న ఖాళీ కుర్చీలు

**నాయుడుపేట, మేజర్‌న్యూస్** అధికారులు సమయానికి విధులకురావాల్సి ఉన్నప్పటికీ ఇష్టానుసారంగా హాజరవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నా



యి. ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న అధికారులకు సమయానికి రావలసింది పోయి మాదే ఆఫీస్ మా ఇష్టం వచ్చిన సమయానికి మేము వెళ్తాం మమ్మల్ని ఎవరేం చేయలేరని ఉదయం దాదాపు 11 గంటలు అవుతున్న ప్రభుత్వ కార్యాలయానికి ఉద్యోగులు రాని సంఘటన గురువారం ఉదయం మండల కేంద్రంలోని మహాత్మాగాంధీ ఉపాధిహామీ కార్యాలయంలో చోటు చేసుకుంది, ఉదయం 11గంటలు అవుతున్న మహాత్మా గాంధీ ఉపాధి హామీ కార్యాలయంలో ఖాళీ కుర్చీలు రెవెన్యూ కార్యాలయంలో దర్శనమిస్తున్నాయి. ఉపాధిహామీ పథకం పనులకు సంబంధించి మండలంలో ఏపని జరగాలన్న మహాత్మాగాంధీ ఉపాధి హామీ కార్యాలయానికి ప్రజలు వెళ్తుంటారు. కానీ అందులో ఉన్న ఉద్యోగులు 11 అవుతున్న కార్యాలయానికి రాకపోవడంతో వచ్చిన ప్రజలు ముక్కు మీద వేలు వేసుకుంటున్నారు. 11 అవుతున్న కాలి కుర్చీలు దర్శనం ఇవ్వడంతో ఏం చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు సమయపాలనతో పాటు తమ విధులను సక్రమంగా నెరవేరుస్తారు.ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు మాత్రం సమయపాలన పాటించకుండా పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారంటే అతిశయోక్తి లేదు. ప్రభుత్వ కార్యాలయమే కదా తమఇష్టం వచ్చిన సమయానికి రావచ్చన్న ధీమాతో ఉద్యోగులు ఉండడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఉదయం 11 గంటల సమయం అవుతున్న మహాత్మా గాంధీ ఉపాధి హామీ కార్యాలయంలో ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయంటే ఈ శాఖ అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో కాలి కుర్చీలను చూస్తే అర్థం అర్థమవుతుంది. ఇప్పటికైనా సమయపాలన పాటించని ఉద్యోగులను గుర్తించి సస్పెండ్ చేయాలని కార్యాలయాలకు వచ్చిన ప్రజలు ఉన్నత అధికారులను కోరుకుంటున్నారు.

## రాష్ట్రాభివృద్ధే ప్రధాన లక్ష్యం

**వైసీపీ పాలనలో దిగజారిన వ్యవస్థలను తిరిగి నిలబెడుతున్నాం**

**క్షేత్రస్థాయిలో ప్రజల గొంతుకగా మారుదాం**

**చిన్న చిన్న కమ్యూనికేషన్ గ్యాప్స్ ఉంటే కలిసి మాట్లాడుకుందాం**

**చిత్తూరులో కూటమి పార్టీల నాయకులతో ప్రత్యేకంగా సమావేశమైన ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర అభివృద్ధి ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తెలిపారు. గురువారం



చిత్తూరు రెడ్డిగుంట వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసును ప్రారంభించిన అనంతరం జనసేన, టీడీపీ, బీజేపీ నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ "వర్షించని మేఘం... శ్రమించని మేధావి" ఉన్నా, లేకపోయినా ఒక్కటే. అలాగే కూటమి ప్రభుత్వానికి ఇంత బలం ఉండి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వ్యవస్థల్లో మార్పులు తీసుకురాకపోతే మనకు ఎన్నిపదవులు ఉన్నా నిష్ప్రయోజనమే అని ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖల్లో సమూల మార్పులు తీసుకురావాలనే రాష్ట్రవ్యాప్తంగా 77 డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసులు ప్రారంభించామని, ఏళ్ల తరబడి ప్రమోషన్లకు నోచుకోని 10వేల మంది పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించగలిగామన్నారు. ఒక ప్రభుత్వ ఉద్యోగి కొడుకుగా పదోన్నతి ఎంత కీలకమో తెలుసు కాబట్టే ఎటువంటి పైరవీలకు తావులేకుండా అర్హతే ఆధారంగా ఉద్యోగులకు పదోన్నతలు కల్పించామన్నారు. గురువారం చిత్తూరు రెడ్డిగుంట వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసును ప్రారంభించిన అనంతరం జనసేన, టీడీపీ, బీజేపీ నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. కూటమి ప్రభుత్వం వ్యవస్థల ప్రక్షాళనపై ఇంత బలంగా ముందుకు వెళ్తుందంటే దానికి కారణం మీఅందరి మద్దతు. మీరు ప్రభుత్వానికి అండగా నిలబడడంతోనే ఇదంతా సాధ్యమైంది. మన ఐక్యతే రాష్ట్రానికి బలం కూటమిలో ఉన్న మూడుపార్టీల నాయకులకు విభిన్న భావజాలాలు ఉన్నా... మనందరం "రాష్ట్రం బాగుండాలి– అరాచకాలు ఉండకూడదు అనే సదుద్దేశంతో ఒక గొడుగు కిందకు వచ్చి కూటమిగా ఏర్పడ్డాం. మనలో మనకు చిన్న చిన్న కమ్యూనికేషన్ గ్యాప్స్, మనస్పర్థలు ఉండటం సహజం. ఒక చోట కూర్చొని మాట్లాడుకుంటే అన్ని సమస్యలు తీరతాయి. నేను 2008నుంచి రాజకీయాల్లో ఉన్నాను. ఏనాడు కూడా గుర్తింపు కోరు కోలేదు. సమాజంలో నిస్సహాయులైన వ్యక్తులకు అండగా నిలబడడమే నాయకుడి లక్షణం. నిస్వార్థంగా మన పని మనం చేసుకుపోతే గుర్తింపు, పదవి వాటి కవే వస్తాయి. అంతేతప్ప పదవే పరామావధిగా భావించి పనిచేస్తే అందలం ఎక్కడం కష్టం. మన జిల్లాకే తలమానికం అయిన శేషాచలం అడవులను అడ్డగోలుగా దోచేశారు. ఇప్పటి వరకు దొరికిన సంపద కేవలం 10శాతం మాత్రమే, దొరికిన పది శాతం విలువే వేలకోట్లలో ఉంటే... ఇప్పటి వరకు దొరకని సంపద విలువ ఎన్నివేల కోట్లు ఉంటుందో మనం అర్థం చేసుకోవచ్చు. అలాంటి వాళ్లను మనం నిలువరించాలి. నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబునే రాష్ట్రంలో ఒక నియోజకవర్గంలో అడుగుపెట్టనివ్వం అని గత పాలకులు మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీ ఎన్నికలను ఏకగ్రీవం చేయడానికి భయపెట్టాలని చూడటం మనం చూశాం. అయినా జనసేన ఎక్కడా తగ్గలేదు. పంచాయతీ ఎన్నికల్లో ప్రాణాలకు తెగించి నిలబడ్డారు. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకొని మరి గుర్తింపు ఇస్తాం. గ్రామస్థాయి నుంచి లోక్‌సభ నియోజకవర్గం వరకు ఐదుగురు సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, ఆరణి శ్రీనివాసులు, కె.మురళీమోహన్, శ్రీధర్, ఉమ్మడిచిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షుడు, ఆంధ్ర ప్రదేశ్ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ డా.పసుపులేటి హరిప్రసాద్, శ్రీకాళహస్తి ఆలయ ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్ పాల్గొన్నారు. స్వచ్ఛాంధ్రస్ఫూర్తిని పల్లెప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి పంచాయతీరాజ్‌శాఖ ఇటీవల ప్రయోగాత్మకంగా చేపట్టిన స్వచ్ఛరథాలను పవన్ కళ్యాణ్ పరిశీలించారు. తిరుచానూరు, కరకంబాడి పంచాయతీల నుంచి తీసుకొచ్చిన స్వచ్ఛరథాల దగ్గరకెళ్లి ప్రజలకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని అధికారులను అభినందించారు.

## రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న డిప్యూటీ సీఎం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా పర్యటన నిమిత్తం రేణిగుంట అంతర్జాతీయ



విమానాశ్రయం చేరుకున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నూతన డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఆయనకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళా నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ డా.పసుపులేటి హరిప్రసాద్ శ్రీకాళహస్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, జిల్లా అధి కారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన చిత్తూరు బయలుదేరారు.

## పవన్ కళ్యాణ్‌కు స్వాగతం పలికిన దేవస్థానం చైర్మన్ కొట్టేసాయి ప్రసాద్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 77 డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయాలు ప్రారం భోత్సవం కార్యక్రమం



లోపాల్గొనేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తిరుపతి విమానాశ్రయం చేరుకున్నారు. విమానాశ్ర యంలో జనసేనపార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి. శ్రీకాళహస్తి శ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కొట్టేసాయి ప్రసాద్ ఘనస్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుండి చిత్తూరు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### డిప్యూటీ సీఎంకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పర్యటనకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి రేణిగుంట విమానాశ్రయంలో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వానొస్తే ద్వీపం..వరదొస్తే వణుకు

(మొదటిపేజీ తరువాయి)

దిత్వా తుఫాను దాటికి తుమూరు మండలంలో వానలు దంచికొట్టాయి. మండలంలో 286 మిల్లీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైంది. స్వర్ణముఖి, రొయ్యలు వాగు, ప్రధాన వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. ఎగువ ప్రాంతాల వరద నీటి ప్రవాహంతో



పిట్టివానిపల్లికి ప్రధాన రహదారులు జలమయం కావడంతో ఎటు చూసినా నీరే దర్శనమిస్తోంది. గ్రామానికి ఉన్న మినీ రక్షిత మంచినీటి పథకం విద్యుత్తు లైన్లు, స్తంభాలు నేలకొరగి విద్యుత్ సరఫరా లేక మూడు రోజులుగా తాగునీరు అందక గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. మూడు రోజుల నుండి పలకరించే అధికారులు కరువయ్యారని వాపోయారు. తుఫాను సాయం, నిత్యవసర వస్తువులు అందక ఇబ్బందులు ఎదుర్కొన్నామని విమర్శలు చేశారు. పసిపిల్లలకు పాలు అందక, చలికి వృద్ధులు ఇబ్బందులు ఎదుర్కున్నారన్నారు. చిట్టమూరుమండల పటంలో తుఫాన్లు,వరదల సమయంలో ప్రత్యేక గుర్తింపు కలిగిన పిట్టివానిపల్లి గ్రామం ఒకటి ఉందని గుర్తెరిగి ముందస్తుసమాచారం, సహాయక చర్యలు చేపట్టాల్సిన అధికారులు కనీసం గురువారం సాయంత్రం వరకు పలకరించకపోవడాన్ని తప్పుపట్టారు. వరదలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిలువెత్తు సాక్ష్యాలు కనిపిస్తున్నా, తొంగిచూడలేని అధికారులు, పాలకుల డొల్లతనం కలచివేసి, ఆలోచింపజేశాయన్నారు. ఉన్నతాధికారులు స్పందించి జలదిగ్బంధంలో ఉన్న పిట్టివానిపల్లి గ్రామ స్తులకు అన్ని విధాలా సహాయ, సహకారాలు అందించి ఆదుకోవాలన్నారు.

**నీట మునిగిన పంట పొలాలు...** ఆకాశానికి చిల్లు పడిందా అన్నట్లుగా ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు రైతులు వణికిపోతున్నారు. కాలువలు, వాగులు పొంగిపొర్లుతుండడంతో వందల ఎకరాల్లో వరి పొలాలు ముంపు బారినపడ్డాయి. నాట్లను భారీ వానలు,వరదలు ముంచెత్తాయని, నారేతలు ముగించుకుని పది రోజులు కూడా కాకముందే కుండపోత వర్షాలతో అన్నదాతలకు ఆదిలోనే కష్టాలు తప్పడం లేదని వాపోయారు. సుమారు 600 ఎకరాలలో ఉప్పొంగుతున్న వరదలు పొలాలను ముంచి ఆశలు తుంచేశాయని పిట్టివానిపల్లి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరికలుజారీ చేసిన నేపథ్యంలో పంటలు పాచిపోయి రైతులు పూర్తిగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గోడును పట్టించుకుని రైతాంగానికి అండగా నిలవాలని కోరుతున్నారు.

## దుస్థితిలో మాంబేడు రోడ్డు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు రోడ్డు దుస్థితికి చేరుకుంది. తారు రోడ్డుపై కంకర తేలడంతో రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని చుట్టుపక్కల గ్రామస్తులు వాపోతున్నారు. రోడ్డు గుంతలుగా తయారవడంతో వాహనాలను నడపడానికి ఇబ్బందులు పడుతున్నట్లు వాహన శోధకులు తెలిపారు. గత నాలుగు రోజులుగా కురిసిన వర్షాలకు రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నట్లు గ్రామస్తులు తెలిపారు. అత్యవసర సమయంలో 108 వాహనం ప్రయాణించాలంటే ఇబ్బందులు తప్పడంలేదని పలువురంటున్నారు. అధికారులు పాడైన రోడ్డుపై దృష్టిని సారించి, రోడ్డును బాగుచేయించాలని పలువురు కోరుతున్నారు.



## వరద బాధితులకు ఆహార పొట్లాల పంపిణీ

**కోట మేజర్‌న్యూస్:** కోటలో గత ఐదు రోజులుగా భారీ వర్షాలు పడటంతో పౌర జీవనం అస్తవ్యస్తంగా మారింది. గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్,ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్ గారు దాతృత్వంతో భారీ వర్షం కారణంగా జన జీవనం స్తంభించిన జామాయిల్ సెంటర్ ,కోటమ్మ గుడి సమీపంలోని పంట కాలువ కట్టమీద, అరుంధతి వాడ నందు తెలుగుదేశం నాయకులు 450 భోజనం ప్యాకెట్లును టిడిపి ఇంటింటికి పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు షేక్ జలీల్ అహ్మద్,ఎంపీటీసీ శంషుద్దీన్ ,తిరుమల శెట్టి కోటేశ్వరరావు ,మిజూరు మధుబాబు, నౌషాద్ భాషా, తదితరులు పాల్గొన్నారు.



## యాదమరి మండలం ఎస్టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక

**యాదమరి, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎస్టీయూ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గురువారం చిత్తూరు నగరంలోని ఎస్టీయూ శాఖ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యాదమరి మండల ఆ శాఖ అధ్యక్షులుగా సుబ్రమణ్య పిళ్ళై, గౌరవ అధ్యక్షులుగా విశ్రాంత ఉపాధ్యాయులు గుణశేఖర్, ప్రధాన కార్యదర్శిగా రంగాణాతం తదితర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఎన్నికయిన సభ్యులకు ఆ శాఖ రాష్ట్ర మరియు జిల్లా అధ్యక్షులు గంటా మోహన్, మదన్మోహన్ రెడ్డిలు అభినందనలు తెలిపారు. సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు అన్నారు.

## నేడు సమాచార చట్టంపై అవగాహన



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** సమాచార హక్కు చట్టం అమలు పరిచి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నేడు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో అవగాహన సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బాలాజీ, తాహసిల్దార్ హనుమంతు తెలిపారు.ప్రజా జీవితంలో అత్యంత కీలకమైన సమాచార హక్కు చట్టంపై పూర్తి అవగాహన పొందడానికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని అన్ని కార్యాలయాల పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్స్,మండల కార్యాలయాల ఫస్ట్ అప్పీలేట్ అథారిటీస్ మండల, గ్రామ సచివాలయాల ఆర్టీఐ ఆక్ట్ నిర్వహణ సిబ్బంది,ప్రజా ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, అందరు పంచాయతీ కార్యదర్శులు పాల్గొనాలని వారు కోరారు.

## ఆదివారం చెవిరెడ్డి జయమ్మ సుభస్వీకరణ కర్మక్రియలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాతృమూర్తి చెవిరెడ్డి జయమ్మ గురువారం(27-11-2025) స్వర్గస్తులయ్యారు. జయమ్మ కర్మక్రియలు శ్రీకాళహస్తి మండలం, పుల్లారెడ్డి కండ్రిగ గ్రామంలో వారి స్వగృహంలో జరుగుతాయని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, జడ్పిటిసి సభ్యులు , అభిమానులు ఈ విషయాన్ని గమనించి కర్మక్రియలకు హాజరు కావలసిందిగా కోరారు.



## వైభవంగా గిరి ప్రదక్షణ



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని డిఆర్ఎన్ కండ్రిగ సమీపంలోని అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీ శ్వర స్వామి ఆలయమునందు గురువారం గిరి ప్రదర్శన వైభవంగా జరిగింది. పౌర్ణమి సందర్భంగా జరిగిన గిరి ప్రదక్షణ కువేలాదిమంది భక్తులు తరలివచ్చారు. గిరి ప్రదక్షణలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ కార్యనిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు

## గరుడ వారధి ఫ్లైఓవర్ నుండి దూకి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

**తిరుపతిబ్యూరో మేజర్‌న్యూస్:** అలిపిరి పోలీస్ స్టేషన్ సమీపంలోని మీసేవ కేంద్రం ఎదురుగా గురువారం మధ్యాహ్నం ఘటన. గుర్తు తెలియని వ్యక్తి గరుడ వారధి ఫ్లైఓవర్ నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించక పోవడంతో గుర్తు తెలియని వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. అనంతరం పోలీసులు మృతదేహాన్ని రుయా మార్చురీకి తరలించారు. మృతుడిని ఎవరైనా గుర్తిస్తే అలిపిరి పోలీసులను సంప్రదించాలని పోలీసులు తెలిపారు.



## దిత్వా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి

### -ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ

**తడ, మేజర్ న్యూస్:** త్వా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అధికారులను ఆదేశించారు. గురువారం ఎమ్మెల్యే స్థానిక నాయకులు,అధికారులతో కలసి తడ, సూళ్లూరుపేట మండలం లోని గ్రామాల్లో పర్యటించారు.ఈ నేపథ్యంలో గోపాలరెడ్డి పాలెం పంచాయతీలోని తంగేల్ల దిబ్బ గ్రామం గిరిజన కాలనీ నివాసులను కసి,తుపాను,భారీ వర్షాల వల్ల వారి నివాస ప్రాంతాల్లో ఏర్పడిన నీటి నిల్వలు,నష్టాలను పరిశీంచి, వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.తుపాను కారణంగా ఏర్పడ్డ పరిస్థితులపై వెంటనే స్పంచి, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని, అలాగే తక్షణమే తాగునీరు, ఆహారం ఇతర నిత్యావసరాలను వారికి పంపుతామని హామీ ఇచ్చారు.ఈ సహాయక చర్యలు వేగవంతం చేయాలని సంబంథిత అధికారులను ఆదేశించారు.అలాగే తడ మండలంలోని కారిజాత పంచాయతీ, పాముల మిట్ట వాసులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దన్నారు.ఎలాంటి సహాయం కావాలన్నా, స్థానిక అధికారులను లేదా ఎమ్మెల్యే కార్యాలయాన్ని సంప్రంచాలని సూచించారు.నియోజకవర్గ ప్రజల భద్రతకు తాను అండగా ఉంటానని డా.నెలవల విజయశ్రీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తడ తహసిల్దార్ ఎం శరత్ బాబు,ఎంపీడీవో శేఖర్ నాయక్, గోపాల రెడ్డిపాలెం మురళి రెడ్డి, బొమ్మన ఫలణి మరియు సచివాలయం సిబ్బంది టీడీపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** యువతకు ఉపాధి అవకాశములు నైపుణ్యాభివృద్ధి పెంపొందించుటకు గ్రామాలలో సిబిఎన్ కమ్యూనిటీ సర్వే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశములమేరకు కుప్పం ఎరియా డెవెలప్మెంట్ అథారిటీ కడ ద్వారా ప్రత్యేకంగా చేపడుతున్న ఈ సిబిఎన్ కమ్యూనిటీ బాసిడ్ నీడ్స్ సర్వే నందు నిరుద్యోగ యువతకు ఉఫాధి అవకాశములు నైపుణ్యాభివృద్ధి పెంచుటలో భాగంగా కడపల్లె గ్రామంలో జరుగుతున్న సర్వేను ఎంపీడీవో ఏపీఆర్ కుమార్ పరిశీలించారు. ఈ సంధర్భముగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ సిబిఎన్ సర్వే నందు సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్,వెల్ఫేర్ అసిస్టెంట్ మహిళా పోలీసు మొదలగువారు గ్రామాలలోని అన్ని ఇళ్ళలను సందర్శించి వివరములను సేకరిస్తారు. ఈ సర్వేలో డిజిటల్ వాడుక, వ్యవసాయ, ఉపాధి కల్పన విద్య వివరాలు, యోగా సంబంధిత వివరాలను సర్వే సిబ్బంది సేకరిస్తారు. ఈ సిపిఎం సర్వేను ఒక నెలలో పూర్తి చేసి, సేకరించిన వివరాల ఆధారంగా నిరుద్యోగ యువతకు ఉఫాధి అవకాశాలు నైపుణ్యాభివృద్ధి పెంచుటకు తగు చర్యలు చేపడుతునట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఈశ్వరన్న, పంచాయతీ కార్యదర్శి అంజంద్ బాషా, సచివాలయ సిబ్బంది, స్థానిక నాయకులు దొరస్వామి,పెరుమాల్ తదితరులు పాల్గొన్నారు.



## చంద్రన్న పాలనతో భక్తులలో సంతృప్తి సాధ్యం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత వైసిపి పాల నాకాలంలో ధ్వంసం కాబడిన హిందూ ధార్మిక సంస్థలను, హైందవ జాతి మనోభావాలను కాపాడే బాధ్యతలను నిర్వర్తి స్తూనే, కులమతాలకు అతీతంగా ప్రజలను కంటికి రెప్పలా కాపాడటం ఎన్డీయే కూటమి ప్రభుత్వానిది అని, చంద్రబాబు నాయుడు ధర్మ పాలనతో భక్తులలో సంతృప్తి సాధ్యం అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు తెలిపారు. మత సంబంధమైన విషయాలలో ఏకపక్షంగా వ్యవహరిస్తూ, హిందూ ధార్మిక సంస్థలు, దేవాలయాల అస్తిత్వాన్ని ప్రశ్నార్ధకం చేస్తూ జగన్ రెడ్డి, అతని బృందం సాగించిన ఆటవిక దాడులు, దౌర్జన్యాల ఫలితంగా భ్రష్టుపట్టిన ధార్మిక సంస్థలను పునరుజ్జీవింప చేసిన ధర్మ పరిపాలకుడు మన చంద్రబాబు నాయుడు గారు అని కొనియాడారు. భక్తులలో వ్యక్తమైన సంతృప్తి స్థాయిలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం 72.7 శాతంతో మొదటి స్థానంలో నిలిచేలా చేయడంలో ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సలహాలు, సూచనలు మేరకు ముందుకు వెళ్ళిన అధికార యంత్రాంగానిదే అని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తం గేళ్ళ పాలెం పిఏసిఎస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు మురళి నాయుడు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



## భాషా పరిశోధనలపై ప్రత్యేక దృష్టి : విసి

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత వర్సిటీ భాషా పరిశోధలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రోత్సహిస్తోందని వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి తెలిపారు. జాతీయ సంకృత విశ్వవిద్యాలయంలో గురువారం భారతీయ భాషల ఏకరీతి-శాస్త్రీయ సాంకేతిక పరిభాషలపై జాతీయ వర్క్ షాప్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణితం వంటి అభివృద్ధి చెందుతున్న విభాగాలలో సమన్వయ పరిభాషలు కోసం పెరుగుతున్న అవసరాన్ని పరిష్కరించడమే ఈ వర్క్ షాప్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎస్ఈపీ-2020లో భాగంగా ఉన్నత విద్య, పరిశోధనలలోనూ, వృత్తిపరమైన డొమైన్లలోనూ భారతీయ భాషలను ప్రోత్సహించాల్సి అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బెంగుళూరుకు చెందిన సంస్కృత భారతి ఎడిటర్ డాక్టర్ జనార్ధన హెగ్డే, న్యూఢిల్లీలోని భారతీయ భాషా సమితి ముఖ్యప్రతినిధి డాక్టర్ గిరిధర్ రావు, అకడమిక్ డీన్ ప్రొఫెసర్ రజనీకాంత్ శుక్లా, వ్యాకరణ విభాగం అధిపతి పంకజ్ కుమార్ వ్యాస్, డాక్టర్ ఉదయన హెగ్డే, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లలో నాణ్యమైన ఆహార పదార్థాలు అందించండి : కమిషనర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** అన్న క్యాంటీన్లలో నాణ్యమైన ఆహార పదార్థాలు అందజేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య అధికారులను ఆదేశించారు. గురువారం రాత్రి ఈఎస్ఐ హాస్పిటల్స్ సమీపంలోని అన్న క్యాంటీన్లో కమిషన్ ఆకస్మిక తనిఖీ చేశారు. టోకెన్లు క్రమపద్ధతిలో ఏ పూటకాపూట అందించాలని సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. నాణ్యత లోపిస్తే సంబంధిత క్యాంటీన్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాత్రలు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని తెలిపారు. ఆహార పదార్థల పంపిణీలో ఒకే సమయం పాటించాలని నిర్వాహకులకు సూచించారు.



## గుంతలమయంగా అండగుండాల రహదారి



**తడ, మేజర్‌న్యూస్:** ద్విత్వ తుఫాన్ ప్రభావంతో మండలం లోని అండగుండాల గ్రామానికి వెళ్లే రహదారి గుంతల మయంగా మారింది ఈ రహదారిన వెళ్లాలంటే ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు ఆటోలు ద్విచక్ర వాహనదారులకు నరకాన్ని తలపిస్తుంది. రోజురోజుకి ఈ రహదారి పెద్ద, పెద్ద గుంతల మయంగా మారుతుండడంతో నిత్యం ప్రయాణకులకు ఇబ్బందికరంగా మారుతుంది. ఎన్ హెచ్ 16 జాతీయ రహదారి నుండి అండగుండాల గ్రామానికి సుమారు నాలుగు కిలోమీటర్ల మేర రహదారి ఉండగా రహదారి మొత్తం గుంతల మయంగా మారిపోయింది వాహ నదారులు జాగ్రత్తగా వస్తున్నప్పటికీ ఎక్కడో ఒకచోట అదుపుతప్పి పడిపోతున్నారు దీంతో వాహన వాహనదారులకు గాయాలై ఆసుపత్రి పాలౌతున్నారు. రాత్రి సమయంలో వాహన దారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని గ్రానికి పోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్ప టికైనా సంబంధిత అధికారులు, పాలకులు స్పందించి రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను పూడ్చి మరమ్మతులను చేపట్టాలని ప్రయాణికులు ప్రజలు కోరుతున్నారు.

## దేవ భాష సంస్కృతం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అతి ప్రాచీన భాష కోవకు చెందిన సంస్కృతం దేవ భాషగా కొనసాగుతోందని ఎస్పీడబ్ల్యూ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ పేర్కొన్నారు. గురువారం పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో సంస్కృత భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆమె మాట్లాడుతూ ప్రపంచ భాషలు అన్నింటి పైన సంస్కృత భాష ప్రభావం ఉందన్నారు. సంస్కృతం భారతదేశ సనాతన ధర్మాన్ని బోధిస్తుందన్నారు. నైతిక విలువలు, మన ఆచార వ్యవహారాలు సంస్కృత భాష ద్వారా దేశవ్యాప్తమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రంలో ఎన్ఎస్యూ ఆగమ శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ రంగ రామానుజాచార్యులు, సంస్కృత విభాగాధిపతి డాక్టర్ కృష్ణవేణి సంస్కృత భాష ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పార్థసారధి, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పవన్‌కు కిరణ్ రాయల్ వీడ్కోలు



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** గురువారం జనసేన పార్టీ అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్తూరు జిల్లా పర్యటన నిమిత్తం విచ్చేశారు.చిత్తూరు పర్యటన ముగించుకొని తిరుగు ప్రయాణంలో తిరుపతి ఎయిర్పోర్ట్ నందు జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్ మర్యాదపూర్వకంగా కలిసి పవన్ కళ్యాణ్ కు ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో అయనతో పాటు జనసేన జిల్లా నాయకులు,రాష్ట్ర నాయకులు అందరూ పాల్గొని పవన్ కళ్యాణ్ కు ఘనంగా వీడ్కోలు పలికారు.

## కుప్పంలో డిడిఆర్ కార్యాలయం ప్రారంభం



**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిడిఆర్ కార్యాలయాలను చిత్తూరులో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వర్చువల్ గా ప్రారంభించారు.కుప్పంలో డిడిఆర్ కార్యాలయాన్ని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం, టీడీపీ బోర్డు సభ్యులు వైద్యం శాంతారాం, రెస్కో చైర్మన్ ప్రతాప్, మార్కెట్ కమిటీ చైర్మన్ జిఎం రాజు లు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఈ కార్యాలయంతో ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ అవుతాయన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖల మధ్య సమన్వయం, ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించిన పరిపాలన కార్య కలాపాలు సులభతరం అవుతాయన్నారు.

## జగనన్న కాలనీలో ఆకస్మిక తనిఖీ



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని అనుప్పల్లి పంచాయతీ లోగల బొప్పరాజు పల్లి గ్రామ సమీపంలో ఉన్న జగనన్న కాలనీ తాసిల్దార్ మధుసూదన్ రావు గురువారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా అక్కడ నిర్మిస్తున్న నిర్మాణాలను పరిశీలించారు అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు చేపడతామన్నారు .ఈ నేపథ్యంలోనే అనుప్పల్లి పంచాయతీలోగల గోకులాపురం గ్రామ సమీపంలోని రహదారి సమస్యను పరిష్కరించారు ఈ కార్యక్రమంలో వీఆర్వో గుణ భూషణ్ నాయుడు సచివాలయ సర్వే శశి కుమార్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధనంజయ రెడ్డి కర్మక్రియలకు హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని

**– వీరంగారి ధనంజయ రెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన నివాళులర్పించారు**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి పట్టణం రెడ్డి వీధికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు మాజీ జడ్పీటీసీ రమేష్ రెడ్డి తమ్ముడు వీరంగారి ధనంజయ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.దానిలో భాగంగా వీరంగారి ధనంజయ రెడ్డి కర్మక్రియలకు హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని వీరంగారి ధనంజయ రెడ్డి చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

## ప్రజా ప్రతినిధుల నకిలీ సిఫార్సు పత్రాలతో మోసాలకు పాల్పడ్డ ఇద్దరు అరెస్ట్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుమలలో భక్తుల భక్తి భావాన్ని ఓ లాభాల దారి చేసుకుని నకిలీ పత్రాలతో మోసం చేస్తున్న ఇద్దరిని తిరుమల టు టౌన్ పోలీసులు జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఐపీఎస్., ఆదేశాల మేరకు అదుపులోకి తీసుకున్నారు.తిరుమలలో, స్వామి వారి దర్శనం కల్పిస్తామని భక్తులను మోసగించి ప్రజా ప్రతినిధుల పేరుతో నకిలీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ రికమెండేషన్ లెటర్లు తయారు చేసి అమాయక భక్తుల నుంచి డబ్బులు దోచుకుంటున్నట్టు సమాచారం రావడంతో, పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో నాయుడుపేటకు చెందిన బల్లి ప్రవీణ్ కుమార్ దేవత చెంచు బాలాజీ అనే ఇద్దరు వ్యక్తులు గత కొంతకాలంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల పేర్లతో నకిలీ లెటర్ ప్యాడ్లు తయారు చేస్తూ, బ్రేక్ దర్శనం ఏర్పాటు చేస్తామంటూ భక్తుల నుండి రూ.10,000 నుంచి రూ.20,000 వరకు వసూలు చేస్తున్నట్టు తేలింది. సూళ్ళూరుపేట ఎమ్మెల్యే ఎన్. విజయశ్రీ, గూడూరు ఎమ్మెల్యే శ్రీ పాశం సునీల్ కుమార్, అలాగే ఎమ్మెల్సీబల్లి కళ్యాణ్ చక్రవర్తిల పేర్లను దుర్వినియోగం చేస్తూ నకిలీ లెటర్లు తయారు చేసి హైదరాబాదుకు చెందిన భక్తులను మోసం చేస్తున్న సమయంలో పోలీసులు అరెస్టు చేశారు.ఈ క్రమంలో వారి వద్ద నుంచి నకిలీ పత్రాల్లో ఉపయోగించిన డేటా, బ్యాంక్ పాస్ బుక్స్, రూ.1,000 నగదు వంటి ఆధారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికే గూడూరు వన్ టౌన్ పిఎస్, తిరుమల టు టౌన్ పిఎస్ లో కేసులు నమోదు కాగా, నిందితులు మరికొన్ని మోసాలకు కూడా పాల్పడ్డట్టు విచారణలో తేలింది. ఇద్దరి నకిలీ



చర్యలకు సహకరించిన పరికరాలు ల్యాప్టాప్, ప్రింటర్, మొబైల్ ఫోన్లు పోలీసుల ఇదివరకే స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై స్పందించిన తిరుమల పోలీసులు, శ్రీవారి దర్శనం కోసం ఎటువంటి మధ్యవర్తులను నమ్మవద్దని, దర్శనం సేవా టిక్కెట్లు కేవలం టీటీడీ అధికారిక వెబ్‌సైట్ లేదా కౌంటర్లలో మాత్రమే అందుబాటులో ఉంటాయని స్పష్టంగా హెచ్చరించారు. ఎవరైనా దర్శనం పేరుతో డబ్బులు అడిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తప్పుడు రికమెండేషన్ లెటర్లపై మోసాలు ఆపేందుకు ఎస్పీ ఆదేశాల మేరకు కఠిన చర్యలు, నిఘా కొనసాగుతాయని తెలిపారు.ఈ కేసు అరెస్టులకు తిరుమల పోలీసులతో పాటు టీటీడీ విజిలెన్స్ కూడా కీలక సహకారం అందించింది. మరెవరైనా ఇలాంటి మోసాలకు బలై ఉంటే వెంటనే పోలీసులను సంప్రదించాల్సిందిగా కోరారు.

## వరి పంట వర్షార్పణం

**–అన్నదాతలకు దిత్వా తుఫాన్ మిగిల్చిన కన్నీళ్లు**

**– వందలాది ఎకరాల వరి పంట నీట మునక**

**–ప్రభుత్వమే ఆదుకోవాలి అంటున్నా రైతులు**



**దొరవారిసత్రం మేజర్‌న్యూస్:** దిత్వా తుఫాన్ కారణంగా గత ఏడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నదులు వాగులు,చెరువులు పొంగి పంట పొలాల వైపు నీరు ప్రవహించడంతో రైతు వేసిన వరి పైరు మొత్తం నీట మునిగాయి. దీంతో రైతు కంట కన్నీరు మిగిలాయి,దొరవారిసత్రం మండలంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండల పరిధిలో వందల ఎకరాలు వరి పైరు నీటి పాలు అయ్యాయి. మండల పరిధిలోని ఏకొల్లు. అక్కరపాక, వెదురుపట్టు, తనియాలి, తల్లంపాడు, పూలతోట, సింగనాలత్తురు, మిజూరు, కల్లూరు, మొదలగు పంచాయతీలలో రైతులు వెల్దిని వరి పైర్లు వేయడంతో అవి అన్ని ఈ భారీ వర్షాల కారణంగా నీట మునిగి పొలాలు అన్ని చెరువు లాగా తలపిస్తూ ఉన్నాయి, దీంతో రైతులు ఈ ఏడాది కూడా నష్టాలేను అంటూ కంటి నీరు పెడుతున్నారు.

**వరద ప్రాంతాలను పరిశీలిస్తున్న అధికారులు**



మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో వీధులు చెరువుల తలపిస్తూ ఉన్నాయి,నదులు కాలువలు చెరువులు పొంగి ప్రవహిం చడం వల్ల కొన్ని గ్రామాలు రాకపోకలు నిలిచిపోయాయి.చలిగాలులకు వృద్ధులు మహిళలు గర్భవతులు చిన్నపిల్లలు పలు ఇబ్బందులకు గురవుతున్నారు,వివరాల మేరకు తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం లో చోటుచేసుకునే ఉంది గత ఏడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు దొరవారిసత్రం మండల పరిధిలోని తనియాలి గ్రామ సమీపాన ఉన్న కాలంగి నది,వెదురుపట్టు గ్రామానికి వెళ్లే సమీపాన ఉన్న పాముల కాలువ,పూలతోట గ్రామ సమీపాన ఆర్ అండ్ బి రోడ్డు ప్రాంతంలో ఉన్న కన్న కాలువలు ఉధృతంగా ప్రవహించడంతో తాసిల్దార్ శైలాకుమారి,ఎస్ఐ అజయ్ కుమార్, ఎంపీడీవో గోవర్ధన్,స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆ వరద ప్రాంతాలకు చేరుకుని పరిస్థితిని పరిశీలించి అటుగా ఉన్న గ్రామాలకు ఎవరిని పోనీకుండా రానికుండా వరద తగ్గేవరకు ఆ ప్రదేశాలలో పోలీస్ శాఖ రెవెన్యూ శాఖ వారు బందోబస్తుగా ఉన్నారు. వీటితోపాటు లోతట్టు ప్రాంతాలైనటువంటి గ్రామాలు వేటగిరిపాలెం,బురదమడుగు,తల్లంపాడు,మరియు తీరప్రాంతాలు వేలికాడు,కారికాడు మీజూరు మొదలగు గ్రామాలను పర్యటించి ఆ ప్రాంతాలలో ఎవరికీ ఎలాంటి ప్రమాదాలు జరగనికుండా మండల శాఖ అధికారులు చర్యలు చేపట్టారు.

## విఆర్ కండ్రిక వద్ద దెబ్బతిన్న మినీవంతెనను పరిశీలించిన శంకర్ రెడ్డి



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** మండలం లోని వెంకటరాజుల కండ్రిగ వద్ద దెబ్బతిన్న మినీ వంతెనను నియోజక వర్గ టిడిపి ప్రోగ్రాం సమన్వయకర్త కూరపాటి శంకర్ రెడ్డి గురువారం పరిశీలించారు. బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుఫాన్ ప్రభావం వల్ల గత వారం రోజులుగా మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి.ఈ నేపథ్యంలో రాజగుంట చెరువులో నీటి నిల్వ పెరగడంతో కలుజు ద్వారా మినీ వంతెనకు ఏర్పాటుచేసిన తూములు ద్వారా నీరు ప్రవహిస్తోంది. అయితే రెండేళ్ల క్రితమే అప్పట్లో కురిసిన కుండ పోత వర్షాల కారణంగా మినీ వంతెనకు ఏర్పాటు చేసిన తూములు కాంక్రీట్ అన్ని కూడా వరద నీటిలో కొట్టుకుపోయాయి.ఈ క్రమంలో వాహన రాకపోకలను పునర్ధించడానికి తాత్కాలికంగా అప్పటికప్పుడు ఏర్పాటు చేసి గ్రావల్తో పటిష్టం చేశారు.అయితే ప్రస్తుతం పడుతున్న వర్షాలు మరింత పెరిగితే మినీ వంతెన కొట్టుకుపోయే అవకాశాలు లేకపోలేదు.ఈ క్రమంలో నియోజకవర్గ టిడిపి ప్రోగ్రాం సమన్వయకర్త కూరపాటి శంకర్ రెడ్డి స్థానిక టిడిపి నేతలతో కలిసి వెంకట రాజుల కండ్రిక గ్రామానికి చేరుకుని మినీ వంతెన పటిష్టత,నీటి ప్రవాహం పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామస్వామి,వీఆర్వో జగదీష్,టిడిపి నాయకులు మురళి( చికెన్ చిన్న) గోవిందస్వామి, తులసి రామ్,ప్రదీప్, రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు సునీల్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్ :** చిత్తూరు నగరంలోని పలు ఆలయాల్లో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. గురువారం సాయంత్రం దొడ్డిపల్లి లోని శ్రీ సప్త కనికలమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే రైల్వే స్టేషన్ వెనుక ఉన్న పురాతన శివాలయాన్ని దర్శించుకున్నారు.ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు కాజూరు బాలాజీ, కోఆప్షన్ సభ్యులు నళిని తిరుకుమరన్, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ గోపాలకృష్ణ, చిత్తూరు నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు గోపాల్, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# శ్రీవారి ఆలయంలో కన్నుల పండువగా కార్తీక దీపోత్సవం



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి అలయంలో గురువారం సాయంత్రం కార్తీక పౌర్ణమి దీపోత్సవం టీటీడీ ఘనంగా నిర్వహించింది. కార్తీక పున్నమినాడు సాయంత్రం శ్రీవారికి సాయంకాల కైంకర్యాదులు నివేదనలు పూర్తి అయిన తరువాత ఈ దీపోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఇందులో భాగంగా సాయంత్రం 5 నుండి రాత్రి 8.30 గంటల వరకు అత్యంత ఘనంగా జరిగిన ఈ కార్తీక పర్వ దీపోత్సవంలో మొదట శ్రీ యోగనరసింహస్వామి ఆలయం ప్రక్కనవున్న పరిమళం అర దగ్గర కొత్త మూకుళ్లతో దీపాలను వెలిగించారు. తదుపరి వీటిని ఛత్రచామర, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా విమాన ప్రదక్షిణం చేస్తూ, ఆనంద నిలయంలో శ్రీవారికి హారతి ఇచ్చారు. ఆతర్వాత గర్భాలయంలో అఖండం, కులశేఖర పడి, రాములవారి మేడ, ద్వారపాలకులు, గరుడాళ్వారు, వరదరాజస్వామి సన్నిధి, వకుళమాత, బంగారు బావి, కల్యాణ మండపం, సభ అర, తాళ్లపాక అర, భాష్యకారుల సన్నిధి, యోగ నరసింహస్వామి, విష్వక్సేనులు, చందనం అర, పరిమళం అర, వెండి వాకిలి, ధ్వజ స్తంభం, బలిపీఠం, క్షేత్ర పాలకుల సన్నిధి, తిరుమలరాయ మండపం, పూల బావి,







రంగ నాయక మండపం, మహా ద్వారం, బేడి ఆంజనేయస్వామి, శ్రీవరాహస్వామి ఆలయం, స్వామి పుష్కరిణి వద్ద సుమారుగా వెయ్యి నేతి జ్యోతులను మంగళ వాయిద్యల నడుమ వేదమంత్రోచ్చారణలతో ఏర్పాటు చేశారు. శ్రీవారి ఆలయంలో కార్తీకదీపోత్సవ శోభను తిలకించి భక్తులు తన్మయత్వంతో పులకించారు. కార్తీక దీపోత్సవం కారణంగా టీటీడీ పౌర్ణమి గరుడ సేవ, సహస్ర దీపాలంకార సేవలను రద్దు చేసింది. ఈ కార్తీక దీపోత్సవంలో పెద్ద జీయర్‌స్వామి, టీటీడీ ఈఓ అనిల్ కుమార్ సింఘాల్, బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, జానకి దేవి,





భానుప్రకాష్ రెడ్డి, నరేష్, అదనపు ఈఓ సి.హెచ్. వెంకయ్య చౌదరి, సీవీఎస్వో మురళీకృష్ణ, డిప్యూటీ ఈఓ లోకనాథం, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# అఖండ-2 సినిమా టికెట్‌ను రూ.5లక్షలకు కొన్న ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రపంచ వ్యాప్తంగా విడుదలకు సిద్ధమైన నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ-2 సినిమా టికెట్టును చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



రూ.5లక్షలకు కొనుగోలు చేశారు. గురువారం బాలకృష్ణ అభిమానుల సంఘం నాయకులు ఎమ్మెల్యేను కలిసి సినిమా టికెట్టును అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలకృష్ణ అభిమానిగా సినిమా విజయవంతం కావాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. బాలకృష్ణ అభిమానుల కోరిక మేరకు నగరంలో బాలకృష్ణ పేరుతో బస్సు షెల్టర్ నిర్మాణం, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ చిత్తూరుటౌన్ అధ్యక్షులు ఎల్.డి. నాయుడు, జిల్లా అధ్యక్షుడు మురళి నాయుడు, మాజీ అధ్యక్షుడు మురళీ నాయుడు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రజలకు మంచి జరగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** సామాన్య ప్రజలకు మంచి జరగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రస్థాయిలో ఏర్పాటు చేసిన డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో గురువారం చిత్తూరు నుంచి ఉప ముఖ్యమంత్రి కె. పవన్ కళ్యాణ్‌తో కలిసి పాల్గొన్నారు. చిత్తూరు డీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజల సమస్యలు డివిజన్ స్థాయిలో పరిష్కరించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలును మరింత పకడ్బందీగా పర్యవేక్షించడానికి డివిజనల్ కార్యాలయాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. సామాన్య ప్రజలకు మరింత దగ్గరవుతూ, ప్రజలకు మంచి చేయాలని లక్ష్యంతో డివిజనల్ స్థాయి పరిపాలనను ప్రవేశపెట్టిన ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్ కుమార్, డిప్యూటీ సీఎం ప్రత్యేక కార్యదర్శి కృష్ణ తేజ, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, పూతలపట్టు ఎమ్మెల్యే కె.మురళీమోహన్, ఆర్.కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, మేయర్ ఎస్.అముద, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.





# హిందూధర్మ ప్రచారాన్ని మరింత విస్తృతంగా జనాల్లోకి తీసుకెళ్లాలి

## త్వరలో టీటీడీ స్థానికాలయాల్లో దశలవారీ శ్రీవారి సేవ ప్రారంభం... టీటీడీ ఈఓ అనిల్ కుమార్ సింఘాల్

**తిరుమల, మేజర్‌న్యూస్:** శ్రీవారి సేవకులు హిందూ ధర్మ ప్రచారాన్ని మరింత విస్తృతంగా జనాల్లోకి తీసుకెళ్లాలని టీటీడీ ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్ అన్నారు. తిరుమలలోని సేవా సదన్‌లో శ్రీవారి సేవాగ్రూప్ సూపర్వైజర్లకు నిర్వహిస్తున్న ట్రైన్ ద ట్రైనర్స్ కార్యక్రమానికి గురువారం ఆయన విచ్చేశారు. ఆయన సేవకులతో స్వయంగా మాట్లాడి శిక్షణా కార్యక్రమంపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రూప్ సూపర్వైజర్లకు ఇస్తున్న శిక్షణ చాలా గొప్ప కార్యక్రమమని సేవకులు ఈవోకు అభినందనలు తెలిపారు. పలువురు సేవకులు తమ సలహాలు, సూచనలు అందించారు. అనంతరం ఈఓ సేవకులతో మాట్లాడుతూ 2000 సంవత్సరం నవంబర్ నెలలో 200మంది సేవకులతో ప్రారంభమైన శ్రీవారి సేవ ప్రస్తుతం 17 లక్షల మందికి చేరుకోవడం చాలా గొప్ప విషయంగా ఆయన అభివర్ణించారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా శ్రీవారి సేవను మరింత బలోపేతం చేయడంలో భాగంగా గ్రూప్ సూపర్వైజర్లకు ట్రైన్ ద ట్రైనర్స్ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తరగతి శిక్షణ, క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా అధ్యయనం చేసిన అంశాలను గ్రూప్ సూపర్వైజర్లు తమ ప్రాంతాల్లోని శ్రీవారి సేవకులకు నేర్పించి వారిని ఉత్తమ సేవకులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. త్వరలో టీటీడీ పరిధిలోని స్థానికాలయాలన్నింటిలో కూడా శ్రీవారి సేవను దశల వారీగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఈఓ తెలిపారు. శ్రీవారి సేవకులు తమ ప్రాంతాల్లోని ఆలయాల్లో కూడా శ్రీవారి సేవ చేసేందుకు ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీపీఆర్వో డాక్టర్ టి. రవి, పీఆర్వో (ఎఫ్ఏసీ) కుమారి నీలిమ, అహ్మదాబాద్, ప్రణాళిక విభాగం నిపుణులు పాల్గొన్నారు.





జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## ప్రజా సమస్యల పరిష్కారానికేపెద్ద పీట-ఎమ్మెల్యే థామస్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారానికే కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ అన్నారు. గురువారం రాత్రి మండలంలోని మారేపల్లి కాలనీలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు కార్యాలయాలు చుట్టూ తిరిగే పరిస్థితులు రాకుండా అధికారులు సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు ప్రజల నుంచి వచ్చిన వినతులను ఎమ్మెల్యే స్వీకరించి. సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మారేపల్లి లో పల్లెనిద్రను చేపట్టారు.కార్యక్రమంలో తహసిల్దారు బాబు, ఎంపీడీవో పురుషోత్తం, స్థానిక సర్పంచ్ అంబురాజి, మండల టిడిపి అధ్యక్షుడు మోహన్ మురళి, సింగిల్ విండో చైర్మన్ బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## వాయులింగేశ్వర స్వామి అభిషేకం సమయాలు, కాలాలు మార్చవద్దు

**– దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి వాయు లింగేశ్వరుడు దివ్య క్షేత్రంలో అభిషేకం ప్రియుడిగా పిలవబడే వాయులింగేశ్వరుడికి అభిషేకం కాలాలు ప్రాతకాలం, మధ్య కాలము, ఉచ్చికాలము, ప్రదోషాకాలము అని 4 కాలాలు ఉంటాయి. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో నాలుగు కాలాలు అభిషేకాలు చేస్తారు. అభిషేకం మూడో కాలమైన వెంటనే నైవేద్యం ఏర్పాటు చేస్తారు, వెంటనే హారతులు ఇవ్వడం జరుగుతుంది ఇవి దశాబ్దాలుగా కాకుండా శతాబ్దాలు కాలంగా జరిగే తంతు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అధికారులు పరిపాలన సౌలభ్యం కోసమో భక్తులు సౌకర్యాలు అందిస్తున్నామనే మాట కాకుండా ఉన్న సాంప్రదాయాన్ని మార్చేదం ఒక్క కార్తీక మాసం మహాశివరాత్రి సమయంలో మాత్రమే అలాగా జరుగుతుంది. ప్రాతకాలంలో మాత్రమే సూర్యోదయ సమయం లో ఒక గుళిక కాలంలో అభిషేకం చేయాలి అయితే 6 గంటలుకి సంకల్పం చేసిన తర్వాత అభిషేకం చేయడం జరుగుతుంది. అయితే ఆ సమయాన్ని ఇప్పుడు 5 గంటలకి మార్చాదం. రెండవ కాలం 7 గంటలకి జరగాల్సింది 6 గంటలుకి మార్చాదం వంటి చిన్న చిన్న అంశాలను మార్చేటప్పుడు శ్రీకాళహస్తీశ్వరుడికి ధూప దీప నైవేద్యాలు నోచుకోనప్పటి నుండి కూడా దేవాలయంకి దీపం వెలిగించుకుంటూ ఉండే గురుకుల్ అనేక కుటుంబాలు ఉన్నాయి. అలాంటి వారిని గాని లేదా శాసన సభ్యులు వారుని గాని సంప్రదించి నిర్ణయాలు తీసుకుంటే బాగుంటుంది అని దేవస్థానం మాజీ చైర్మన్ అంజూర్ తారక శ్రీనివాసులు తెలిపారు. అందరి ఆలోచనలు ఆచరణలో పెట్టి అభిషేక సమయాలు మార్చబాకండి మూడో కాలం అభిషేకం అయిన వెంటనే నైవేద్యం అనేది జరగాలి, అలా కాకుండా ఒకటి రెండు గంటలు తర్వాత నైవేద్యం పెడుతున్నారు అలా చేయడమే కాకుండా మేము చెప్పిందే చేయాలి అనేది మూర్ఖత్వపు ఆలోచన అలా చేయవచ్చా చేయకూడదా సాంప్రదాయం ఒప్పుకుంటుందా లేదా అనేది చిత్తశుద్ధితో ఆలోచించుకోవాలని మీడియా మిత్రులు ద్వారా శ్రీకాళహస్తి ఎమ్మెల్యేకి నూతనంగా వచ్చిన ట్రస్ట్ బోర్డ్ చైర్మన్, సభ్యులకి అధికారులకి అందరికీ కూడా తెలియజేసుకుంటున్నాను దయచేసి పాత పద్ధతిని మార్చవద్దు మన సాంప్రదాయాన్ని గౌరవించాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వీల్ చైర్ వితరణ

**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు పట్టణంలో 15 ఏళ్లుగా సామాజిక సేవలో చురుకుగా ఉన్న ఫ్రెండ్స్ కాఫీ బడ్డీస్ సభ్యులు సంఘంగా కలిసి మానవతా విలువలను చాటుకుంటూ గురువారం ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పలమనేరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌ను సందర్శించిన సభ్యులు, రోగుల అవసరాలను గుర్తిస్తూ వీల్‌చైర్లు, స్ట్రెచర్లు అందజేసి హాస్పిటల్‌కు ఎంతో సహాయంగా నిలిచారు. సంఘం అధ్యక్షులు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూసమాజానికి తిరిగి ఇవ్వాలనే భావనతో ప్రతి సంవత్సరం విభిన్న సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేశారు. రోగులకు మరింత సౌలభ్యం కల్పించాలనే భావనతో చేపట్టిన ఈ సేవా కార్యక్రమం హాస్పిటల్ సిబ్బంది.వైద్యులు ప్రశంసలు అందుకున్నారు. అలాగే హాస్పిటల్‌లో ఉన్న పేషెంట్స్‌కు పండ్లు, బన్నులు పంపిణీ చేసి వారి ఆరోగ్యంపై శ్రద్ధ చూపడం సమాజంలో సేవ భావనను పెంచే ప్రయత్నంగా సభ్యులు భావించారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, అవసర మైన వారికి సహాయక చర్యలు చేపట్టాలని, సమాజానికి ఉపయోగపడే దిశగా కలిసి కట్టుగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని సభ్యులు తెలిపారు. ప్రజల మధ్య సేవా భావన పెరిగితే పట్టణం మాత్రమే కాదు, సమాజం మొత్తం అభివృద్ధి చెందుతుందని, ప్రతి సంవత్సరం కొత్త సేవా కార్యక్రమాలు చేపట్టడం తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భాస్కర్ యాదవ్, లక్ష్మీపతి యాదవ్, డాక్టర్ యుగంధర్, నరేంద్ర, పూల లోకేష్ నాయుడు, బి.ఆర్.సి కుమార్, ఇంజినీర్ ఫయాజ్,చెంగారెడ్డి, ఎస్ఎంబి నూర్ భాయ్, ప్రదీప్ కుమార్, సీఎం శ్రీహరి, ప్రవీణ్, కిషోర్, గణేష్, సతీష్, స్వామి, కిషోర్, శ్రీనివాసులు, సూర్య నాయక్, హుస్సేన్ బై తదితరులు పాల్గొన్నారు.




## రేవంత్ కుమార్ మృతి కూరపాటి శంకర్ రెడ్డి పరామర్శ

**సత్యవేడు, మేజర్ న్యూస్:** రేవంత్ కుమార్ మృతి చెందడంతో సత్యవేడు పట్టణం దుఃఖవాతావరణంలో మునిగిపోయిన సమయంలో, టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ప్రత్యేకంగా పలని కుటుంబాన్ని పరామర్శించారు. రేవంత్ మృతి వార్త తెలిసిన వెంటనే ఆయన గంగమిట్టకు చేరుకుని కుటుంబ సభ్యులను కలుసుకున్నారు. రేవంత్ మృతి ప్రతి ఒక్కరికీ తీవ్ర విషాదమని, కుటుంబం ఎదుర్కొంటున్న మానసిక వేదనను మాటల్లో చెప్పలేమని తెలిపారు.ఈ పరిస్థితుల్లో ధైర్యంగా ఉండాలి. మీ కుటుంబం కోసం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది, అని ఆయన స్పష్టం చేశారు.



## టిటిడి స్థానిక ఆలయాల్లో ఘనంగా కార్తీక దీపోత్సవం

**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్:** టిటిడి స్థానిక ఆలయాలైన తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయం, శ్రీ కోదండరామ స్వామివారి ఆలయం, నారాయణ వనంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి ఆలయం, కార్వేటినగరంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ స్వామివారి ఆలయాల్లో గురువారం సాయంత్రం కార్తీక దీపోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.

**శ్రీ కోదండరామాలయంలో కార్తీక దీపోత్సవం:** తిరుపతి శ్రీ కోదండరామాలయంలో గురువారం సాయంత్రం కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు జరిగాయి. ?ఇందులో భాగంగా ఉదయం 9.30 నుండి 11.30 గంటల వరకు అష్టోత్తర శతకలశాభిషేకం నిర్వహించారు. కాగా రాత్రి 7 గంటలకు శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలోని శ్రీ పుండరీకవల్లి అమ్మవారి సన్నిధి నుండి ఆలయ మర్యాదలతో పడి, కార్తీకదీపం, నూతన వస్త్రాలను ఊరేగింపుగా శ్రీ కోదండరామా లయానికి తీసుకొచ్చారు. ఆ తరువాత దీపోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జేఈవో వి.వీరబ్రహ్మం, ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఇతర అధికా రులు, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో:** తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయంలో సాయంత్రం 6 గంటలకు కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామివారికి ఆస్థానం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఈవో వి.వీరబ్రహ్మం, స్థానిక ఆలయాల డెప్యూటి ఈవో శాంతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో:** నారాయణవనంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం సాయంత్రం 6 గంటలకు కార్తీక దీపోత్సవం వైభవంగా జరిగింది. అనంతరం స్వామి అమ్మవార్లకు ఆస్థానం, ఆలయ నాలుగు మాడ వీధులలో తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు.

**కార్వేటినగరంలోని శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో:** కార్వేటినగరంలోని శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయంలో గురువారం సాయంత్రం 6 గంటలకు కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు ఆస్థానం నిర్వహించారు.

## తిరుపతి కేంద్రంగా బాలాజీ రైల్వే డివిజన్ డిమాండ్

**- ఆవశ్యకతను వివరించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, పార్లమెంట్ ఫ్లోర్ లీడర్ లావు కృష్ణదేవరాయలు**



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి కేంద్రంగా బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు డిమాండ్ ను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ దృష్టికి సాధన సమితి సభ్యులు తీసుకెళ్లారు. కేంద్ర పౌర, విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, పార్లమెంట్ టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు కృష్ణదేవరాయలు, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల దుర్గా ప్రసాద్ లు బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్, ఇతర సభ్యులతో కలిసి గురువారం పార్లమెంట్ లోని కేంద్ర మంత్రి ఛాంబర్ లో ఆయన్ను కలిసి వినతి పత్రం అందజేశారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు , లావు కృష్ణదేవరాయలు బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు ఆవశ్యకతను రైల్వే మంత్రికి వివరించారు. 30 ఏళ్లుగా నెలకొన్న డిమాండ్ ను పరిష్కరించాలని కోరారు. వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి న్యాయ సముచితంగా అదనపు రైల్వే డివిజన్ ఏర్పాటు ఆవశ్యకం అని కృష్ణదేవరాయలు వివరించారు. ఆర్థిక పురోగతితో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించి దక్షిణ ఆంధ్ర ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. అంతే కాకుండా యాత్రికుల తాకిడి పెరిగిన దృష్ట్యా తిరుచానూరు, రేణిగుంట,చంద్రగిరి రైల్వే స్టేషన్ లను అభివృద్ధి చేయాలని కోరారు. శ్రీ సిటీ పారిశ్రామిక అభివృద్ధి రీత్యా అంతర్జాతీయ కార్గో టెర్మినల్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. కడప– బెంగుళూరు రైల్వే లైన్ సర్వే పూర్తి కాగా, పనులు వేగవంతం చేయాలన్నారు. నడికుడి– శ్రీకాళహస్తి పనుల్లో వేగం పెంచాలని కోరారు. నాయుడు పేట, గూడూరు, తడ, పుత్తూరు, నగరి, సత్యసాయి ప్రశాంత నిలయం రైల్వే స్టేషన్ లను తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ పరిధిలోకి తీసుకురావాలని కోరారు. రద్దీ దృష్ట్యా తిరుపతి– గూడూరు మధ్య మూడవ లైన్ ఏర్పాటు చేయాలన్నారు. రేణిగుంట సీఆర్ఎస్ సామర్థ్యాన్ని పెంచి నిధులు మంజూరు చేయాలన్నారు. చిత్తూరు లో గూడ్స్ షెడ్ సామర్థ్యం పెంపు, పాకాల రైల్వే స్థల వినియోగంలోకి తెస్తూ.. రైల్వే మెయింటెనెన్స్ వర్క్ షాప్ ఏర్పాటు చేయాలని,తిరుపతి కాట్పాడి డబ్లింగ్ పనులు వేగవంతం చేయాలని, హైదరాబాద్ నుంచి గూడూరు వరకు వచ్చే సింహపురి ఎక్స్ ప్రెస్ ను రేణిగుంట వరకు పొడిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి సభ్యులు ఫిల్మ్ సొసైటీ చైర్మన్ ఎమ్.వేణుగోపాల్ రెడ్డి, కస్తూరి బాయ్ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ పి.సి. రాయల్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కే.వి.చౌదరి, సూరినేని బుజ్జి బాబు నాయుడు, రామచంద్రా రెడ్డి పాల్గొన్నారు.

## రాజీవ్ నగర్ సమస్యలు పరిష్కారానికి ఎమ్మెల్యే బొజ్జలకు వినతి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్ ప్రాంతంలో మహిళలు, పిల్లలు, వృద్ధులు, యువకులు సంతకాలు సేకరించారు. శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్‌నగర్ సమస్యలను ప్రత్యక్షంగా వివరించి, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రస్తుతం ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ఆయన జోక్యం అవసరమని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో, ఎమ్మెల్యే పిఎ ప్రవీణ్ సూచన మేరకు ప్రజలు వినతి పత్రాన్ని శ్రీకాళహస్తి పట్టణం మైనారిటీ అధ్యక్షుడు రాజీవ్ నగర్ కరీం భాయ్కి అందజేశారు. ఆయన ఈ సమస్యను తప్పక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.



## కోతకు గురవుతున్న భూములను పరిశీలన

**పలమనేరు మేజర్‌న్యూస్:** కౌండిన్యా నది నీటి ప్రవాహానికి కోతకు గురౌతున్న భూములను పరిశీలించడానికి వచ్చిన జిల్లా ఇరిగేషన్ ఎస్ఈ కె.విరాజు, ఇరిగేషన్ డిఈ పలమనేరు ఇరిగేషన్ డిఈఈ చౌక్లానాయక్ గురువారం మొసలి మడుగు గ్రామ సమీపాన గల కౌండిన్యా నదిలో ప్రవహిస్తున్న నీరంతా పక్కనున్న పంటపొలాలపై ప్రవహిస్తున్న కారణంగా బారీ నీటి ప్రవాహానికి కోతకు గురౌతున్న భూములకు సిమెంటుతో నిర్మాణం చేపట్టాలని ఏళ్ళ తరబడి ప్రభుత్వాలకు ప్రజాప్రతినిధులకు అర్జీలు ఇస్తూనే ఉన్నారు. కానీ ఇంతవరకు ఎవరూ పట్టించుకోవడం లేదని జిల్లా రైతు నాయకులు ఉమాపతినాయుడు ఈ విషయాన్ని ముఖ్య మంత్రికి రెండు సార్లు వ్యవసాయ శాఖ మంత్రి కి అలాగే ఈ మధ్యన మొసలి మడుగు గ్రామ సమీపాన గల ఏనుగుల ప్రాజెక్టు వద్దకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు వచ్చినప్పుడు అర్జీ ఇవ్వాలని అనుకున్న సందర్భంలో అక్కడ అర్జీలు ఇవ్వడానికి ఎవరికి అనుమతి ఇవ్వక పోవడంతో జిల్లా రైతు నాయకులు ఉమాపతి నాయుడు ఆ మరునాడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ఈ క్రింది అర్జీలను కౌండిన్య నదిపై బ్రిడ్జి నిర్మాణంతో పాటు రోడ్డు సౌకర్యం కల్పించాలని వినతి. కౌండిన్య నదిలో ప్రవహించే బారీ నీటి ప్రవాహానికి కోతకు గురౌతున్న భూములకు సిమెంటుతో నిర్మాణం చేపట్టాలని ఏనుగుల బారినుండి రైతులతోపాటు పంటలకు పూర్తి రక్షణ కల్పించాలని ఈ మూడు అర్జీలను పవన్ కళ్యాణ్‌కి పోస్ట్ ద్వారా పంపించారు. పవన్ కళ్యాణ్ ఆఫీసు నుండి ఫోన్ చేసి మాట్లాడారు. పంపిన అర్జీలను సంబంధించిన శాఖలకు పంపించారు. ఇరిగేషన్ అధికారులతోపాటు గ్రామ సచివాలయం నుంచి ఇంజనీరింగ్ అధికారి భవాణి కూడా వచ్చి అన్ని పరిశీలించి ఈ విషయాన్ని ఇదివరకే చాలా సార్లు ఎస్టిమేంట్ వేసి ప్రభుత్వానికి పంపించామని ప్రభుత్వం నుంచి మాకు ఎలాంటి ఉత్తర్వులు రాలేదని తెలిపారు. మళ్ళీ ఒకసారి పంపుతామని మా ప్రయత్నం మేము చేస్తాము వీటి కొరకు ప్రభుత్వం నిధులు మంజూరు చేపట్టి వచ్చినప్పుడు తప్పక చేపడుతామని ఉమాపతి నాయుడు కి ఇరిగేషన్ అధికారులు తెలిపారు.



## మేలుమాయి గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**పలమనేరు, మేజర్‌న్యూస్:** మదర్ తెరిసా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ క్యాంప్ ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంప్ ఏడు రోజుల్లో భాగంగా రెండవ రోజు ప్రారంభమైనది. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించి వాటి యొక్క విశిష్టత తెలియజేశారు. స్వచ్ఛభారత్ ఎలా పాటించి అన్ని విధాలుగా గ్రామంలో 100 కుటుంబాలకు పైగా అవగాహన కల్పించారు. ఈ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాంలో మదర్ తెరిసా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మధుసూదనరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ దేవేందర్ రెడ్డి, గ్రామస్తులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



## కార్తీక పౌర్ణమి పూజలలో పాల్గొన్న ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలోని పలు ఆలయాల్లో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. గురువారం సాయంత్రం దొడ్డిపల్లిలోని శ్రీసప్త కనికలమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే రైల్వే స్టేషన్ వెనుక ఉన్న పురాతన శివాలయాన్ని దర్శించుకున్నారు.ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు కాజూరు బాలాజీ, కోఆప్షన్ సభ్యులు నళిని తిరు కుమరన్, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ గోపాలకృష్ణ, చిత్తూరు నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు గోపాల్, స్థానిక టిడిపి ఇతర నాయకులు పాల్గొన్నారు.



## రహదారి కనెక్టివిటీ సమస్యలపై పార్లమెంటులో ప్రశ్నించిన తిరుపతి ఎంపీ

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** చెన్నై, తిరుపతి యాక్సెస్ కంట్రోల్ హైవే ప్రాజెక్ట్ ప్యాకేజ్ 2కు సంబంధించిన ప్రజాప్రయోజన అంశాలపై లోక్ సభలో తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇచ్చింది. ఈ మార్గంలో గ్రామాలు, కాలనీలు, ప్రభుత్వ సంస్థలు, యాత్రికుల సౌకర్యం దృష్ట్యా అదనంగా ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు, వెహికల్ అండర్‌పాస్‌లు, లైట్ వెహికల్ అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్లు వంటి కనెక్టివిటీ సౌకర్యాలు అవసరమని ఎంపీ గతంలోనే కేంద్ర రహదారుల శాఖ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో గురువారం పార్లమెంటులో ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర రహదారి రవాణా మంత్రి నితిన్ గడ్కరీ సమాధానం ఇస్తూ యాక్సెస్ కంట్రోల్డ్ హైవేలో ఇప్పటికే రెండు వైపులా సర్వీస్ రోడ్లు, కీలక ప్రాంతాల్లో అనేక వెహికల్ అండర్‌పాస్‌లు, లైట్ వెహికల్ అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్లు, వెహికల్ ఓవర్ పాస్‌లు, ఎంట్రీ, ఎగ్జిట్ ప్రణాళికలో భాగంగా అమలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా తడుకు, వి.కె.ఆర్.పురం, నేతం కండ్రిగ, పుత్తూరు, అవిలాల, తూకివాకం, ఎలమండ్యం, మల్లవరం, తొండవాడ తదితర అనేక గ్రామాలకు కనెక్టివిటీ కల్పించే నిర్మాణాలు ఇప్పటికే ప్రణాళికలో ఉన్నాయని కేంద్రం తెలిపింది. తిరుపతి, రేణిగుంట, చెన్నై మార్గంలో ప్రయాణించే వాహనాలకు అవసరమైన అన్ని ప్రధాన ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలు కూడా ప్రస్తుతం ప్రతిపాదనల్లో ఉన్నయని ప్రభుత్వ సమాధానంలో పేర్కొన్నారు. స్థానిక ప్రజల అవసరాల మేరకు తిరుపతి ఎంపీ గురుమూర్తి ప్రస్తావించిన అంశాలను పరిశీలించి, సాధ్యమైన చోట్ల అదనపు సౌకర్యాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. భద్రతా నిబంధనలు అనుమతించని చోట్ల ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తూ ప్రాజెక్ట్‌ను వేగంగా పూర్తి చేస్తామని మంత్రి నితిన్ గడ్కరీ భరోసా ఇచ్చారు.



## రైల్వే డివిజన్ ఏర్పాటుకై కేంద్రమంత్రికి వినతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి కేంద్రంగా ఉద్యోగ ఉపాధి ఆర్థిక సహకారం కోసం బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ ను డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ ను కలసి వినతిపత్రం అందజేశారు. అలాగే కేంద్ర పౌర, విమానయాన శాఖమంత్రి రామ్మోహన్ నాయుడు, పార్లమెంట్ టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు కృష్ణదేవ రాయలు, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావులు ప్రత్యేక శ్రద్ధతో బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి సభ్యులకు అండగా నిలిచారు. 30 ఏళ్లుగా నెలకొన్న డిమాండ్ ను పరిష్కరించాలని కోరారు. వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి న్యాయ సముచితంగా అదనపు రైల్వే డివిజన్ ఏర్పాటు ఆవశ్యకతను కృష్ణదేవరాయలు వివరించారు. ఆర్థిక పురోగతితో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించి దక్షిణ ఆంధ్ర ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై కేంద్ర రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించారు.



కేంద్రమంత్రికి వినతి ఇచ్చిన వారిలో బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి సభ్యులు ఫిల్మ్ సొసైటీ చైర్మన్ ఎమ్.వేణుగోపాల్ రెడ్డి, కస్తూరి బాయ్ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ పీ.సి.రాయల్, ఛాంబర్ అఫ్ కామర్స్ రాష్ట్ర చైర్మన్ కే.వి.చౌదరి, సూరినేని బుజ్జి బాబు నాయుడు, రామచంద్రా రెడ్డి ఉన్నారు.

## నూతన ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు, పరిశ్రమల్లో యువతకు ఉపాధి కల్పించాలి

### జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నవంబర్, 14 , 15, 2025 జరిగిన సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్ నందు తిరుపతి జిల్లా నందు పరిశ్రమలు,



ఐటి పరిశ్రమలు పర్యాటక ప్రాజెక్టులు స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వంతో 61మంది కుదుర్చుకోవడం జరిగిందని, ఈ ఒప్పందాల ద్వారా తిరుపతి జిల్లా నందు 43979 కోట్లు పెట్టుబడి మరియు 118194 ఉపాధి కల్పించబడుతుంది అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ సిఐఐ భాగస్వామ్యం సదస్సు పెట్టుబడిదారుల సమావేశం, జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డి.ఐ.ఈ.పి.సి) పై సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్.. కొత్తగా ఒప్పందం కుదుర్చుకున్న వివిధ కంపెనీలకు సంబంధించిన పెట్టుబడుదారులతో సమావేశమై వారితో చర్చించి వారికీ కావలసిన పూర్తి సదుపాయాలను త్వరితగతిన అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు పెద్దపీట వేస్తోందని, నూతన ఎంఎస్ఎంఈ పరిశ్రమల స్థాపనకు, పరిశ్రమల్లో యువతకు మెరుగైన ఉపాధి కల్పించేలా పరిశ్రమలశాఖ అధికారులు కృషి చేయాలని, పరిశ్రమల్లో భద్రత ప్రమాణాలు సక్రమంగా అమలు అయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సింగిల్ డెస్క్ విధానంలో అక్టోబర్, 2025 నుండి 1821 పరిశ్రమలకు గాను 1755 అనుమతులు ఇచ్చామని మరో 56 పరిశీలనలో ఉన్నాయన్నారు. పరిశ్రమల పరిశీలన కమిటీకి అందిన మేరకు 13 పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రూ. 77.45 లక్షల అందించడానికి నేడు ఆమోదం తెలిపారు. పెట్టుబడి సబ్సిడీ 2, విద్యుత్ సబ్సిడీ 9, వడ్డీ రాయితీ 1, స్టాంప్ డ్యూటీ 1, యూనిట్లకు ఆమోదించామన్నారు. క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం ప్రింటింగ్ క్లస్టర్, తిరుపతి, కలంకారీ క్లస్టర్, శ్రీకాళహస్తి, నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్, ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి ఏర్పాటుకు చేపట్టిన చర్యల పురోగతిపై సమీక్షించి వేగవంతం చేయాలని అన్నారు. అధికారులు వివరిస్తూ నారాయణవనం పవర్ లూమ్ క్లస్టర్ ఫోటో ఫ్రేమ్స్ క్లస్టర్, తిరుపతి రాష్ట్ర స్థాయి ఆమోదం పొంది ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి ఆమోదం కొరకు పంపారని తెలిపారు. పరిశ్రమలకు సంబందించిన అనుమతులు వివిధ శాఖల అధికారుల వద్ద ఉన్న పెండింగ్ అంశాలు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఏపిఐఐసి ద్వారా భూమి కేటాయించబడిన పరిశ్రమలు వివిధ దశలలో వున్నాయని, ఇంకా ప్రారంభించని వాటిని త్వరిత గతిన ప్రారంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ కంపెనీల పెట్టుబడిదారులు, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, జోనల్ మేనేజర్ ఏపిఐఐసి తిరుపతి విజయ భరత్ రెడ్డి, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ రామకృష్ణ రెడ్డి, రవాణా శాఖ అధికారి మురళి మోహన్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి లోకనాథం, పి డి డి ఆర్ డి ఎ శోభన్ బాబు, సంబంధిత జిల్లా అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో కాంగ్రెస్ తిరుగులేని శక్తిగా ఎదగాలి

**- ఏఐసీసీ పరిశీలకురాలు ఆర్ సుధా రామకృష్ణన్**



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదగాలని ఆ దిశగా ఏఐసిసి ఆదేశాలతో పిసిసి పర్యవేక్షణలో చర్యలు చేపట్టినట్లు ఏఐసీసీ పరిశీలకురాలు, కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఆర్ సుధా రామకృష్ణన్ చెప్పారు. గురువారం తిరుపతిలోని ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో తిరుపతి జిల్లా, నగర అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ జరిగింది. సంస్థాగత నిర్మాణ కార్యక్రమం తిరుపతి నగర అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు పరిచయ కార్య క్రమంతో సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశంలో బీసీసీ పరిశీలకులు మదన్మోహన్ రెడ్డి, గడ్డం పాల్ విజయ్ కుమార్, మాజీ కేంద్రమంత్రి చింతామోహన్, పీసీసీ ఉపాధ్యక్షుడు దొడ్డ రెడ్డి రాంభూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, నియోజకవర్గాల ఇన్చార్జిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా అధ్యక్షుడి పదవికి 12 మంది, తిరుపతి నగర అధ్యక్షుడిపదవికి ముగ్గురు దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఏఐసీసీ పరిశీలకురాలు శ్రీ సుధా రామకృష్ణన్ మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం నేడు ఎంతైనా ఉందని వివరించారు. భారతదేశాన్ని, రాజ్యాంగాన్ని సైతం పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి కాంగ్రెస్ కార్యకర్తపై ఉందని వివరించారు. గ్రామ, మండల, నగర, జిల్లా కమిటీలకు బలమైన నాయకత్వం అవసరాన్ని ఏఐసీసీ గుర్తించిందని చెప్పారు. ఇందుకోసం ప్రతి కార్యకర్త అభిప్రాయాలను సేకరించి అందరికీ అందు బాటులో ఉండే నాయకుడిని ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. తాను తిరుపతి జిల్లా పరిదిలోని అన్ని నియోకవర్గాల్లో పర్యటించి అందరి అభిప్రాయాలను విన్నానని త్వరలోనే ఏఐసీసీకి ఈ నివేదికను అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. నాయకత్వం ఎంపిక తరువాత అందరూ కలసికట్టుగా పనిచేయాలని ప్రజల్లోకి పార్టీని తీసుకువెళ్లి గట్టి పునాదులు వేయాలని శ్రీ సుధా రామకృష్ణ పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో తిరుపతి జిల్లా కాంగ్రెస్ కమిటీ, తిరుపతి నగర కాంగ్రెస్ కమిటీతో పాటు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు వందల సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు పీటీఎం 8.0

**- జిల్లాలో 2939 పాఠశాలల్లో పేరెంట్స్ మీటింగ్**

**- 3.02,172 మంది విద్యార్థుల తల్లిదండ్రులు హాజరు : డీఈఓ**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 8.0 (మూడవ విడత) శుక్రవారం ఘనంగా నిర్వహించనున్నట్లు డీఈఓ కేవీఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు, విద్యార్థుల సమస్యలు, అకడమిక్ విద్యలో విద్యార్థుల ప్రతిభ, మెరుగు పరచుకోవాల్సిన ప్రధాన అంశాలపై విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, మండల స్థాయి అధికారులు కలిసి చర్చించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే మూడవ విడదలో స్థానిక ప్రజా ప్రతినిధులు సైతం హాజరై పాఠశాల అభివృద్ధి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడపై చర్చిస్తారని తెలిపారు. జిల్లాలో 2939 ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో పీటీఎం నిర్వహిస్తున్నామని, సుమారు 3.02,172 మంది విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశానికి హాజరుకానున్నారని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశం

**పుంగనూరు మేజర్ న్యూస్:** పట్టణంలోని 138 ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంఈ ఓ నటరాజరెడ్డి తెలిపారు. గురువారం ఆయన మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషాను కలసి సమావేశానికి రావాలని కోరారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యావికాసం, వివిధ అంశాలపై సమావేశంలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి తల్లిదండ్రులు ప్రతి ఒక్కరు హాజరుకావాలెనని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈ ఓ -2 రెడ్డెన్నశెట్టి, హెచ్ఎం సుబ్రమణ్యం, జిల్లామాజీ వర్ఫ్ బోర్డ్ చైర్మన్ అమ్ము తదితరులు పాల్గొన్నారు.

## దిత్వా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి

**-ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ**

**తడ, మేజర్ న్యూస్:** దిత్వా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అధికారులను ఆదేశించారు. గురువారం ఎమ్మెల్యే స్థానిక నాయకులు,అధికారులతో కలసి తడ, సూళ్లూరుపేట మండలం లోని గ్రామాల్లో పర్యటించారు.ఈ నేపథ్యంలో గోపాలరెడ్డి పాలెం పంచాయతీలోని తంగేల్ల దిబ్బ గ్రామం గిరిజన కాలనీ నివాసులను కలిసి,తుపాను,భారీ వర్షాల వల్ల వారి నివాస ప్రాంతాల్లో ఏర్పడిన నీటి నిల్వలు,నష్టాలను పరిశీలించి, వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.తుపాను కారణంగా ఏర్పడ్డ పరిస్థితులపై వెంటనే స్పందించి, అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని, అలాగే తక్షణమే తాగునీరు, ఆహారం ఇతర నిత్యావసరాలను వారికి పంపుతామని హామీ ఇచ్చారు.ఈ సహాయక చర్యలు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అలాగే తడ మండలంలోని కారిజాత పంచాయతీ, పాముల మిట్ట వాసులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దన్నారు.ఎలాంటి సహాయం కావాలన్నా, స్థానిక అధికారులను లేదా ఎమ్మెల్యే కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.నియోజకవర్గ ప్రజల భద్రతకు తాను అండగా ఉంటానని డా.నెలవల విజయశ్రీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తడ తహసిల్దార్ ఎం శరత్ బాబు,ఎంపీడీవో శేఖర్ నాయక్, గోపాల రెడ్డిపాలెం మురళి రెడ్డి, బొమ్మన ఫలణి మరియు సచివాలయం సిబ్బంది టీడీపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## మెగా పేరెంట్స్ డే.. మిడ్ డే మీల్స్ సిబ్బందికి భారం కాకూడదు..



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్,** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా నిర్వహిస్తున్న టీచర్స్, పేరెంట్స్, స్టూడెంట్స్ తో సంయుక్తంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ డే సందర్భంగా మధ్యాహ్నం భోజనం వంట కార్మికులకు భారం కాకూడదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి దాసరి జనార్ధన్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గంలో 7 మండలాల్లో ఉన్న పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఇప్పటికే మధ్యాహ్న భోజనం కార్మికులకు మెనూ బాగా ఉండాలని రోజు వండే దానికంటే అదనంగా స్వీట్లు ఆకుకూరలు గుడ్డు అదనంగా పప్పు వేసి చక్కగా రుచిగా వండి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మధ్యాహ్నం భోజనం పెట్టాలని, ఖర్చు మీరే భరించుకోవాలని హుకుం జారీ చేయడం దారుణమన్నారు. ఇప్పటికే మధ్యాహ్నం భోజనం కార్మికులు తమ సొంత నిధుల నుండి అప్పో,సప్పో చేసి వంట చేసి పిల్లలకు పెట్టి ప్రభుత్వం దయా దాక్షణ్యాల మీద ఇచ్చినప్పుడు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులలో ప్రతి నెల తూచా తప్పకుండా వేతనాలు తీసుకుంటున్న ఉపాధ్యాయులు ఇలా మధ్యాహ్న భోజన కార్మికులపై హుకుం జారీ చేయడం బాధాకరమన్నారు. ప్రభుత్వం ఈ అదనపు ఖర్చుకు చెల్లిస్తుందో లేదో చెప్పలేని పరిస్థితులలో మండల విద్యాశాఖ అధికారులు ఉన్నప్పటికీ, ఉపాధ్యాయులు మాత్రం అధికారుల మెప్పు కోసం వంట బాగా వండాలి అని వారిపై ఒత్తిడి తీసుకురావడం మంచి పద్ధతి కాదు అని హితవు పలికారు. ఉపాధ్యాయులు అంతగా ఆరాటపడి బాగా వండాలి అనుకుంటే వారి సొంత డబ్బులు వెచ్చించి మంచి వంటలు చేయించి తదుపరి ప్రభుత్వం ఇచ్చిన తర్వాత వారు తీసుకోవడం మంచిదని జనార్ధన్ తెలిపారు. వేలల్లో జీతాలు తీసుకునే ఉపాధ్యాయులు, ఎప్పుడో ప్రభుత్వం దయ తలసి వంట వారికి వండిన ఆహార పదార్థాలకు బిల్లులు కానీ వారి వేతనాలు కానీ చెల్లించినప్పుడు తీసుకుంటున్న తరుణంలో ఇలా ఉపాధ్యాయులు వారిపై ఒత్తిడి తీసుకురావడం మంచిది కాదని జనార్ధన్ తెలిపారు. ఎక్కడైనా బలవంతంగా ఉపాధ్యాయులు ఒత్తిడి తీసుకువస్తే జిల్లా కలెక్టర్ ,డీఈవో, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి పైన తగు చర్యలు తీసుకునేందుకు వెనుకాడమని ఈ సందర్భంగా తెలిపారు.

## పండుగ వాతావరణంలో పిటిఎం కార్యక్రమం నిర్వహణ

**సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటరు శ్రీ మద్దిపట్ల వెంకటరమణ**

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** నేడు ప్రతి పాఠశాల యందు పండుగ వాతావరణం లో తల్లిదండ్రులతో సమావేశం నేడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ కళాశాలల యందు మెగా పి టి ఎం 3.0 ను ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12.45 వరకు పండుగ వాతావరణంలో నిర్వహించుటకు తగిన ఆదేశాలు ఇవ్వడమైనదని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటరు మద్దిపట్ల వెంకటరమణ . ఇందుకుగాను ప్రతి పాఠశాలకు విద్యార్థుల సంఖ్యను బట్టి రూ. 900 నుండి రూ.9,000 వరకు చిత్తూరు జిల్లా మొత్తంగా 2460 పాఠశాలకు గాను రు 47,54,250 పాల అకౌంట్ కు జమ చేయడమైనది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థులు, దాతలు, ఇతర ప్రజాప్రతినిధులు, చిత్తూరు జిల్లా శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు పాల్గొంటారు.

## రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణాభివృద్ధి వేగవంతం

**- ఎమ్మెల్యే డా.నెలవల**

**సూళ్లూరుపేట రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ అభివృద్ధిని వేగవంతం చేసే దిశగా డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కార్యాలయాలను రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రారంభించినట్లు సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ తెలియజేశారు. గురువారం సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని మన్నారు పోరులో నూతనంగా నిర్మించిన పంచాయతీరాజ్ శాఖకు చెందిన డివిజనల్ డెవలప్మెంట్ కార్యాలయ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి నుండి డిడిఓ కార్యాలయాలు అందు బాటులోకి వస్తాయని తెలిపారు. గ్రామీణ వ్యవస్థను ప్రతిష్ట పరిచేందుకు డిడిఓ కార్యాలయాలు మరింతగా ఉపయోగపడతాయన్నారు. గ్రామ పంచాయతీలకు సంబంధించిన సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు సకాలంలో పూర్తిచేసే వీలుంటుందన్నారు. సంక్షేమ పథకాలు ప్రతిగడపకు చేరవేయడం తోపాటు అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ప్రతి పల్లెకు మెరుగైన పరిపాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు,నాయకులు పాల్గొన్నారు.





# చెంబేడు చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే నెలవల

- దిత్వా తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తం అవ్వాలి
- ఇరిగేషన్ అధికారులకు ప్రజలు సహకరించండి
- చిల్లకూరులో పునరావృత కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే
- ప్రజలకు సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురండి



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన నేపథ్యంలో గత వారం రోజుల నుండి కురుస్తున్న దిత్వా తుఫాన్ భారీ వర్షాలకు మండలంలోని చెంబేడు చెరువు తెగిపోయే పరిస్థితి ఏర్పడింది.ఈ మేరకు సమాచారం అందుకున్న సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా.నెలవల విజయ్ శ్రీ,సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం చెంబేడు చెరువు వద్దకు విచ్చేసి అక్కడ పరిస్థితిని పరశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. నెలవల విజయ్ శ్రీ మాట్లాడుతూ గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.2 వెలకు పైగ వరి సాగుకు నీటిని అందిస్తున్న చెంబేడు చెరువుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఇరిగిగేషన్ అధికారులకు సూచనలు తెలియచేసారు.చెరువు పట్ల రైతులు సమస్యలు ఎదుర్కోకుండా అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉండాలన్నారు. ప్రజలు కూడ అధికారులకు సహకరించాలని సూచించారు. దిత్వా తుఫాన్ నేపథ్యంలో అధికారులు చేస్తున్న సేవలు వెలకట్టలేవన్నారు. అదేవిదంగాభారీ నుండి అతి భారీ వర్షాలు కురవనున్న నేపథ్యంలో ప్రజలెవ్వరు అవసరమైతే తప్ప ప్రయాణాలు చేయరాదన్నారు.తుఫాను మరియు తీవ్ర వర్షాలు కురిసే సమయంలో పిడుగులు పడే అవకాశం ఉన్నందున పశువులు, గొర్రెలు, మేకలు తదితర జీవాలను మేతకు తీసుకెళ్ళకుండా సురక్షిత ప్రాంతాలలో ఉంచాలన్నారు. పిడుగులు పడే సమయంలో చెట్లు, సెల్ టవర్లు, శిధిలావస్థలో ఉన్న భవనాల వద్ద ఉండరాదన్నారు.నీటి కుంటలు, కాలువలు, చెరువులు, నదీ పరివాహక, సముద్ర తీర ప్రాంతాలకు ఈత కొట్టేందుకు, చేపలు పట్టేందుకు వెళ్ళరాదన్నారు.ముఖ్యంగా పిల్లలు, యువకులు నీటి కుంటలు,కాలువలు, చెరువులు, నదీ పరివాహక, సముద్ర తీర ప్రాంతాల వద్దకు వెళ్ళకుండా వారి తల్లితండ్రులు జాగ్రత్తలు వహించాలన్నారు.అనంతరం చిల్లకూరు సచివాలయంలో ఏర్పాటు చేసిన పునరావృత కేంద్రాలకు వారు పరశీలించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే చరవాణి ద్వార తమకు సమాచారం ఇవ్వాలన్నారుఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా టీడీపీ అధ్యక్షులు నరసింహ యాదవ్,మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య,టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళీ కృష్ణా రెడ్డి,ఇరిగేషన్ ఈ. ఈ బాబు, డి. ఈ విశ్వనాథ్, ఏ. ఈ బొప్పన శ్రీనివాసులు, తహసీల్దార్ సి.హెచ్ హరికృష్ణ, ఎంపిడిఓ ప్రమీలరాణి,పంచాయతీ కార్యదర్శి శ్రీరాములు,నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్,జనసేన పార్టీ మండల అధ్యక్షులు విజయ్ మల్లాం,ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు కందమూడి శివకుమార్,నాయకులు చింతం మల్లికార్జున రెడ్డి, మస్తాన్ రెడ్డి, మదన్ మోహన్ నాయుడు,నూతలపాటి ప్రసాద్ నాయుడు,వేలూరు హరి నాయుడు,పాలచురు నరేంద్ర యాదవ్,నేలవల్లి సిద్దులయ్య నాయుడు, జనసేన పార్టీ యువ నాయకులు ఒబ్బు చంద్ర శేఖర్, తాళ్లరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పలమనేరు ఫ్రెండ్స్ కాఫీ బుడ్డీస్ సేవా కార్యక్రమం




**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమనేరు పట్టణంలో 15 ఏళ్లుగా సామాజిక సేవలో చురుకుగా ఉన్న ఫ్రెండ్స్ కాఫీ బుడ్డీస్ సభ్యులు సంఘంగా కలిసి మానవతా విలువలను చాటుకుంటూ ఈరోజు ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పలమనేరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌ను సందర్శించిన సభ్యులు, రోగుల అవసరాలను గుర్తిస్తూ వీల్‌చైర్లు, స్ట్రెచర్లు అందజేసి హాస్పిటల్‌కు ఎంతో సహాయంగా నిలిచారు. సంఘ అధ్యక్షులు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూసమాజానికి తిరిగి ఇవ్వాలనే భావనతో ప్రతి సంవత్సరం విభిన్న సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియపరిచారు. రోగులకు మరింత సౌలభ్యం కల్పించాలనే భావనతో చేపట్టిన ఈ సేవా కార్యక్రమం హాస్పిటల్ సిబ్బంది మరియు వైద్యులు ప్రశంసలు అందుకున్నారు. అలాగే హాస్పిటల్‌లో ఉన్న పేషెంట్స్‌కు పండ్లు, బన్నులు పంపిణీ చేసి వారి ఆరోగ్యంపై శ్రద్ధ చూపడం సమాజంలో సేవ భావనను పెంచే ప్రయత్నంగా సభ్యులు భావించారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, అవసరమైన వారికి సహాయక చర్యలు చేపట్టాలని, సమాజానికి ఉపయోగపడే దిశగా కలిసికట్టుగా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని సభ్యులు తెలిపారు. ప్రజల మధ్య సేవా భావన పెరిగితే పట్టణం మాత్రమే కాదు, సమాజం మొత్తం అభివృద్ధి చెందుతుందని, ప్రతి సంవత్సరం కొత్త సేవా కార్యక్రమాలు చేపట్టడం తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భాస్కర్ యాదవ్, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ మమతారాణి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు నాగరాజు, సుధాకర్ మరియు ఫ్రెండ్స్ కాఫీ బుడ్డీస్ సభ్యులు లక్ష్మీపతి యాదవ్, డాక్టర్ యుగంధర్, నరేంద్ర, పూల లోకేష్ నాయుడు, బి.ఆర్.సి కుమార్, ఇంజినీర్ ఫయాజ్, చెంగా రెడ్డి, ఎస్ఎంబి నూర్ భాయ్, ప్రదీప్ కుమార్, సీఎం శ్రీహరి, ప్రవీణ్, కిషోర్, గణేష్, సతీష్, స్వామి, కిషోర్, శ్రీనివాసులు, సూర్య నాయక్, హుస్సేన్ బై తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నవీన్ కుమార్



**పలమనేరు మేజర్ న్యూస్** నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్( ఎన్ టి ఎఫ్ ) జాతీయ అధ్యక్షులు డాక్టర్ కుంభ రవి బాబు, సహకారంతో రాష్ట్ర అధ్యక్షులు మానుపాటి నవీన్ ఆదేశాల మేరకు ఏపీచిత్తూరు జిల్లా పలమనేరు మున్సిపాలిటీ చెందిన సి నవీన్ కుమార్ ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు ఆయన తెలిపారు. తనకు ఈ పదవి ఇచ్చిన వారందరికీ నవీన్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రత్యేకంగా పలమనేరు మున్సిపాలిటీ కౌన్సిలర్ కేఎం నాగరాజుకు ధన్యవాదాలు తెలిపారు.

## వైభవంగా కమలంబికా దేవి సమేత రామలింగేశ్వరస్వామి ఊరేగింపు



**పెనుమూరు, మేజర్‌న్యూస్** మండల కేంద్రమైన పెనుమూరు లోని శ్రీ కమలాంబికా దేవి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం గురువారం అత్యంత వైభవంగా కార్తీక దీపోత్సవం, పౌర్ణమి మహోత్సవంలో భాగంగా స్వామివారి ఊరేగింపు అత్యంత వైభవంగా నిర్వహించారు. బుధవారం ఆలయంలో కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా చేపట్టారు. దీంతో ఆలయాన్ని ఎంతో సుందర విద్యుత్ దీపాలతో అలంకరించి స్వామివారికి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. కార్యక్రమానికి ఉభయ దారులుగా పెనుమూరు గ్రామస్తులకు చెందిన మునుస్వామి నాయుడు, చంద్రమ్మ, జయ కుమార్ హరిబాబు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం శ్రీ కమలాంబికా దేవి సమేత రామలింగ స్వామిని అత్యంత వైభవంగా అలంకరించి పెనుమూరు పురవీధుల్లో మేళ తలల మధ్య బాణాసంచాల పేలుస్తూ ఊరేగింపు కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శివరామ శర్మ తారకరామ శర్మ కార్తికేయ భార్గవ శర్మ, స్వామి వారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై ప్రజా అవసరాలు తక్షణ పరిష్కారం

### డీఎల్‌డీవో కార్యాలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే అమర్





**పలమనేరు మేజర్ న్యూస్** ప్రజా అవసరాలను తక్షణం పరిష్కారించే దిశగా పక్కా ప్రణాళికలతో ప్రభుత్వం చర్యలు తీసుకుందని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరులోని వెలుగు కార్యాలయ భవనంలో గురువారం ఆయన డి ఎల్ డి ఓ (డివిజనల్ లెవెల్ డెవలప్మెంట్ ఆఫీస్) కార్యాలయాలన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వం ప్రజలకు జవాబు దారితనంగా పనిచేసేందుకు కొత్త వ్యవస్థకు శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగానే డీఎల్ డివో కార్యాలయాల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ వ్యవస్థ ద్వారా సచివాలయ సిబ్బంది పై పూర్తి పర్యవేక్షణతో పాటు ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారం జరుగుతుందన్నారు. దీంత పారదర్శక పాలన తో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువ చేసేందుకు అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా వెలుగు భవనంలోని పై అంతస్తులో ఏర్పాటు చేయదలచిన డిఎల్డిఓ కార్యాలయ స్థలాన్ని అధికారులతో కలసి ఆయన పరిశీలించి పలు సూచనలు. ఈ కార్యక్రమంలో డీఎల్ డీవో రామచంద్ర, ఉపాధి హామీ ఎపిడి ధనలక్ష్మి, డీఈ పిఆర్ మహేష్ కుమార్,మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డి, చౌడేపల్లి, సోమల, బంగారు పాళ్యం, పలమనేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల ఎంపీడీవో లు, డిప్యూటీ ఎంపీడీఓలతో పాటు కురబ కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం గౌడు,పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్.వి బాలాజీ, బైరెడ్డి పల్లి,పలమనేరు మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ్, నాగరాజు రెడ్డి నాయకులు విజయ భాస్కర్ రెడ్డి,జగదీష్ నాయుడు, వెంకటముని రెడ్డి,ఖాజా,నదీమ్ తదితరులు పాల్గొన్నారు.



## చెరువును పరశీలించిన డిఎస్పీ

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని చెంబేడు చెరువు పూర్తిగ దెబ్బతిన్న నేపథ్యంలో నాయుడుపేట డి.ఎస్పీ చెంచుబాబ చెరువు కట్టను పరశీలించారు.చేరువులో నీటి ప్రవాహం ఎక్కువున్న తరుణంలో చెరువు కట్ట దెబ్బ తినకుండా స్థానిక నాయకులతో కలిసి ముందస్తు చర్యలు చేపట్టారు.చెరువుకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారుల పర్యవేక్షణ నిరంతరం ఉండాలన్నారు. మండలంలో ఎలాంటి ప్రాణ నష్టం,ఆస్తి నష్టం జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని మండల అధికారులను కోరారు.అయన వెంట తహసీల్దార్ సి.హెచ్ హరికృష్ణ,నాయుడుపేట రూరల్ ఇన్స్పెక్టర్ సంఘమేశ్వర్ రావు,ఇరిగేషన్ ఏ.ఈ బొప్పన శ్రీనివాసులు,స్థానిక ఎస్సై నాగరాజు,గ్రామస్తులు మల్లికార్జున రెడ్డి, రెవిన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పుచ్చలపల్లి సమీపంలో స్వర్ణ ముఖి నది ప్రవాహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, ట్రైనీ కలెక్టర్, గూడూరు ఇన్చార్జి సబ్ కలెక్టర్

**తిరుపతి బ్యూరో/కోట మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ దిత్వా తుఫాను ప్రభావం కారణంగా కోట మండలంలోని పుచ్చలపల్లి గ్రామం సమీపంలో స్వర్ణముఖి నది ప్రవాహాన్ని ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షి , గూడూరు ఇన్చార్జ్ సబ్ కలెక్టర్ భాను ప్రకాష్ రెడ్డి తో కలిసి పరిశీలిస్తూ.. స్వర్ణముఖి నదీ ప్రవాహా నీటి నిల్వలను స్వయంగా పరిశీలించారు. గ్రామ ప్రజల తో మాట్లాడి వారి యొక్క ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. స్వర్ణముఖి నది ఆనకట్ట బలహీన పడిన కారణంగా ఏదైనా విపత్తు ఏర్పడినట్లైతే సంబంధిత అధికారులు తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండాలని, అత్యవసరమైతే తప్ప గ్రామ ప్రజలు ఎవరు బయటకు రావద్దని తెలిపారు.జిల్లా కలెక్టర్ తో పాటు కోట తాహిల్దారు జయ జయ రావు, సంబంధిత రెవెన్యూ ఇరిగేషన్ శాఖ అధికారులు గ్రామస్తులు, కలరు.

## మన్నారు పోలూరు గిరిజనల ఆకలి తీర్చిన వైయస్.ఆర్. పార్టి పట్టణ అధ్యక్షులు

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** దిత్వా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో కూలీ పనులు ఉంటే నే నోట్లోకి ముద్ద పోతుంది. కాని తుఫాన్ కారణంగా పని లేక పూట గడవని మన్నారు పోలూరు. గిరిజన కాలనీలో ఉన్న గిరిజన లకు గురువారం ఒక పూట ఆకలి తీర్చిన వైయస్.ఆర్. పార్టీ సూళ్లూరుపేట పట్టణ అధ్యక్షులు వేలం పల్లి కృపా కర్రెడ్డి, తుపాకుల ప్రసాద్ సహా య సహకారాలతో భోజనాలను అందించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్ వాటర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ ఎస్టీ కాలనీ ల అభివృద్ధికి రూ.13 కోట్ల రూపాయలు నిధులు మంజూరు

### - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి ఆదర్శ గ్రామాల కింద ఎస్సీ ,ఎస్టీ, కొన్ని కాలనీలో ఎంపిక చేసి అభివృద్ధి చేయడానికి సుమారు 13 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందని కాలనీలలో నాణ్యమైన అభివృద్ధి పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు గురువారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కన్ఫరెన్స్ హాలు నుండి స్వామిత్వ సర్వే, ఆధార్ కార్డు నమోదు, శానిటేషన్, సీజన్లో వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన, గ్రామ వార్డు సచివాలయాలలో మొదలే అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత ఎంపీడీవోలకు, ఎమ్మార్వోలకు, ఆర్డబ్ల్యూఎస్, ఇతర అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో ఎస్సీ, ఎస్టి గ్రామాలలో ఆదర్శ యోజన గ్రామాలను ఎంపిక చేయడం జరిగింది మొదటి విడత కొన్ని గ్రామాలకు ఎంపిక చేయడం జరిగింది ప్రతి గ్రామానికి 20 లక్షలు రూపాయలు చొప్పున జడ్పీ గారు నిధుల నుంచి సుమారు 13 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు ఒక పోర్టల్ జిల్లాస్థాయిలో డిజైన్ చేసి పనులను పరిశీలిస్తున్నామని తెలిపారు ప్రవేశిస్తున్నామని, పది విభాగాల ద్వారా ఎస్సీ ప్రజలను ఆర్థికంగా అభివృద్ధి చేసి సామాజిక ఆర్థిక ప్రమాణాలతో ఈ పథకాన్ని ప్రవేశపెడుతున్నామని తెలిపారు. ఎస్సీ ఎస్టీ కాలనీలలో సోలార్ లైట్లు, త్రాగునీటి పైపులైన్లు, బోర్ వెల్స్, నాణ్యమైన పనులు చేపట్టండి, స్వామిత్వ సర్వే అంటే గ్రామ పంచాయతీ పరిధి నందు ప్రతి ఇల్లు, గవర్నమెంట్ మరియు ప్రైవేటు ఇంటి యాజమానుల వివరములు అసెస్మెంట్ రిజిస్టర్ నందు అప్డేట్ చేసుకోవాలి. ఏ ఒక్క చిన్న అస్థిని కూడా వదలకూడధు. పోరంబోకు స్థలములు ,రోడ్లు, బోర్లు,బావులు, డ్రైన్లు అసెస్మెంట్ రిజిస్టర్ నందు అప్డేట్ చేసుకోవాలి.మీ గ్రామమునకు డ్రోన్ సర్వే ఆఫ్ ఇండియా నుండి నోటిఫికేషన్ వస్తుంది.గ్రౌండ్ ట్రూథింగ్ అయిన తరువాత 42 కాలమ్ ప్రొఫార్మా ఫిల్ చేసిన తరువాత 42 కాలమ్ ఎక్స్ ఎల్ ,సాఫ్ట్ కాపీ అప్డేట్ చేసుకొనవలెను. ఈ డాటా తీసుకొని సర్వేయర్ సహాయముతో క్యూ జి ఐ ఎస్ సాఫ్ట్వేర్ నందు వెక్టోరిజషన్ చేసుకొనవలెను. వెక్టోరిజషన్ చేసుకున్న తరువాత సర్వేయర్, పంచాయతీ కార్యదర్శికి ఏరియా కంపేరటివ్ స్టేట్మెంట్ మేరకు ప్రాపర్టీ పైన ఎటువంటి వివాదములు లేని యడల వాటికి మాత్రమే 9(2) నోటీసు జారీ చేయవలెను. 9(2) జారీ చేసిన తరువాత 30 రోజుల లోపు అభ్యంతరములు ఉన్న యడల ఫారం 27 నందు పూరించి అప్పీలు అందచేయాలి. అప్పీలు చేసుకున్న తరువాత అప్పీలు పై మండల స్థాయి నందు డిప్యూటీ తాసిల్దార్ కానీ ఆర్ ఐ కానీ అప్పీలు అధికారిగా ఉంటారు. గ్రామాల్లో ఉన్న ఓవర్ అండ్ ట్యాంకును పరిశు భ్రంగా ఉండే విధంగా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పంచాయతీరాజ్ శాఖ అధికారులు నిరంతర పర్యవేక్షణలో ఉండాలని అధికారులను ఆదేశించారు, గ్రామ , వార్డు సచివాలయాలలో సిబ్బంది ప్రతి ఒక్కరు హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలి, వ్యక్తిగత సెలవుల్లో ఉన్న సచివాలయం సిబ్బందిని ఏ కారణాలతో సెలవులు పెట్టారు సంబంధిత ఎంపీడీవోలు పరిశీలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ప్రభాకర్ రావు, డిఎల్డిఓ రవికుమార్, ఆర్డబ్ల్యూఎస్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ సిటీ పెండింగ్ ప్రాజెక్టులు త్వరగా పూర్తి చేయండి

### - స్మార్ట్ సిటీ చైర్మన్, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ లో పెండింగ్ లో ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ చైర్మన్, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. గురువారం తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ 41 బోర్డు సమావేశం స్మార్ట్ సిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. స్మార్ట్ సిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ సుబ్బరాయుడు, ఇండిపెండెంట్ డైరెక్టర్లు డాక్టర్ రమాశ్రీ, డాక్టర్ రామచంద్రా రెడ్డి, ఇంజనీర్ ఇన్ చీఫ్ లు ఆన్లైన్ ద్వారా పాల్గొనగా తుడా కార్యాలయం నుండి స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, కమిషనర్ ఎన్.మౌర్య పాల్గొని పలు అంశాలపై చర్చించి ఆమోదం తెలిపారు. నగరంలో సిసి కెమెరాల ఏర్పాటు ప్రదేశాలు, పెండింగ్ ప్రాజెక్ట్ ల గూర్చి స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, కమిషనర్ వివరించారు. స్మార్ట్ సిటీ కి నిధులు మంజూరు చేసేలా ప్రభుత్వానికి లేఖ రాయాలని కలెక్టర్ స్మార్ట్ సిటీ అధికారులను ఆదేశించారు. ఇంటిగ్రెటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రాజెక్ట్ లో నగరంలో సిసి కెమెరాల ఏర్పాటు చేసే ప్రదేశాలను తనిఖీ చేయాలని నిర్ణయించారు. స్మార్ట్ సిటీ లో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టు లను త్వరగా పూర్తి చేసేలా నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాం సుందర్, ఈ.ఈ.రవి, డి.ఈ.లు మధు, ప్రసాద్ పాల్గొన్నారు.